RNI NO:APTEL161

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

3rd ANNIVERSARY CELEBRATIONS

**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

సంపుటి: 03 | సంచిక : 01 | గురువారం, జూలై 25, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2

## నీతిఆయోగ్ సమావేశాన్ని
# బహిష్కరిస్తున్నాం

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్షను నిరసిస్తూ నిర్ణయం: సీఎం రేవంత్‌రెడ్డి

- విభజన హామీల అమలులో ప్రధాని మోదీ నిర్లక్ష్యం
- రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సఖ్యతగా ఉంటున్నాం
- తెలంగాణకు మేలు చేయాలని కోరుతూ మోదీని పెద్దన్న అన్నాను
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే ప్రధానిని మూడుసార్లు కలిశానని వెల్లడి

**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపడానికి, నిధుల కేటాయింపులో అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు నిరసన వ్యక్తం చేస్తోందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై బుధవారం అసెంబ్లీలో ప్రత్యేక చర్చ నిర్వహించారు. అనంతరం దీనిపై సీఎం రేవంత్ తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..**

హైదరాబాద్: "2014లో కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి రాష్ట్రానికి నిధుల కేటాయింపులో, విభ జన

(మిగతా 2వ పేజీలో)



## జనం గుండెల్లో...
# జనసముద్రం న్యూస్

### తగ్గుముఖం పడుతున్న ప్రచురణ రంగం... పెరిగిపోతున్న డిజిటల్ రంగం

ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచార వ్యవస్థ పాత్ర అత్యంత కీలకమైనది. తొలినాళ్లలో ప్రచురణ రంగంలోని వార్త పత్రికలు ప్రజాదరణ మన్నలను పొందగా నేడు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ రంగం వైపు పాఠకులు చూస్తున్నారు. అంతే వేగంగా పత్రికారంగం డిజిటల్ వైపు అడుగులు వేస్తూ, క్షణాల్లో సమాచారాన్ని సేకరించి అంతే వేగంగా పాఠకులకు అందిస్తున్నాయి. ప్రపంచం నలుమూలల్లో ఎక్కడ ఏమి జరిగిందనే విషయం క్షణాల్లో తెలుసుకుని సదుపాయం నేడు తేలికైపోయింది. ఇలాంటి కోవలోనే ఉభయ రాష్ట్రాలలో జన సముద్రం న్యూస్ జనం గుండెల్లోకి దూసుకెళ్తుంది. 2021జూలై 25 వ తేదీన ప్రారంభించబడ్డ జన సముద్రం న్యూస్ కెరీటంల ఎగిరి పడుతుంది. 159 మంది పాత్రికేయులతో పకడ్బందీ సమాచార వ్యవస్థను కలిగి నిష్ణాతులైన సంపాదకీయ వర్గంతో, తన దైన శైలిలో వార్తా రూపకల్పన చేస్తూ సహితుబద్ధకమైన, సద్విమర్శతో కూడిన వార్తలు ప్రచురించడం తో ప్రజా మన్నలను మూటగట్టుకుంటున్నది. ఉభయ రాష్ట్రాలలోని అన్ని జిల్లాలలో ఏ మూల ఏ సమాచారం మున్నా క్షణాల్లో సేకరించి ప్రచురించడమే లక్ష్యంగా పనిచేస్తుంది. అంతే కాకుండా పలు సమస్యలకు సానుకూల పరిష్కార బాటలు చూపిన సందర్భాలు కోకొల్లలు. ప్రజల్ని చైతన్యవంతులను చేయటంతో పాటుగా చక్కనైన విజ్ఞానం, వినోదం, క్రీడా విశేషాల వంటి అనేక అనేక విషయాలను ఎప్పటికప్పుడు నూతన వరబడిలో సేకరిస్తూ ప్రజలకు పాఠకులకు అందించడంలో జన సముద్రం న్యూస్ అన్ని పత్రికల కంటే ముందు ఉండడం విశేషం. ప్రముఖమైన వార్తలను పతాక శీర్షికలలో ప్రచురిస్తూ వాటికి తగినప్రాధాన్యతను కల్పించడం పాఠకులను ఆకట్టుకోవడం గమనార్హం.

-డాక్టర్ కోహెడప్రసాదరావు సీనియర్ పాత్రికేయులు

# మేమెప్పుడూ ప్రజాపక్షమే

- రాష్ట్ర విశాల ప్రయోజనాలే బీఆర్‌ఎస్‌కు పరమావధి
- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ హక్కులను కాలరాశారు
- పదేళ్ల పాటు మేం చెప్పిందే.. ఇప్పుడు కాంగ్రెస్ చెబుతోంది
- రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి బీజేపీ వైఖరి ఇలానే ఉంది
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ప్రభుత్వంతో కలిసి వస్తాం.. నిలబడతాం
- అసెంబ్లీలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్



హైదరాబాద్: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ హక్కులు కాలరాశారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కె.తారక రామారావు ధ్వజమెత్తారు. 'ఒక రాష్ట్రానికి చేయూత అందించి మరో రాష్ట్రానికి చేయి ఇవ్వడం హక్కులను కాలరాయడమే. ఆంధ్రకు ఇవ్వడంలో తప్పు లేదు. కానీ మనకు ఇవ్వకపోవడమే బాధ కలిగిస్తోంది. అధికారంలో ఉండి పదేళ్లు మేం చెప్పిందే ఇప్పుడు మంత్రి శ్రీధర్‌బాబు చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి బీజేపీ వైఖరి ఇలానే ఉంది. మేము ఇచ్చినట్టే కేంద్రం చుట్టూ తిరిగి కాంగ్రెస్ నేతలు విజ్ఞాపనలు ఇచ్చారు. అయినా న్యాయం జరగలేదు. పదేళ్లు కేంద్రం ఇబ్బంది పెట్టినా మేమెక్కడా ఆగలేదు. దేశంలో తెలంగాణను అగ్రగామిగా

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ @ 2.90 లక్షల కోట్లు

- 2024-25 బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం
- నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న భట్టి విక్రమార్క. మండలిలో శ్రీధర్‌బాబు
- వాస్తవిక కోణంతో పాటు ఆదాయం పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపకల్పన





## రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది.. అరాచకాన్ని అడ్డుకుందాం..: వైఎస్ జగన్

- ప్రజాస్వామ్య పరిరక్షణకు అండగా నిలవండి
- ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది
- 30కి పైగా హత్యలు.. 1000కి పైగా దాడులు
- వందల్లో హత్యాయత్నాలు, ఊరూరా విధ్వంసాలు
- ఎంపీలే బయట తిరగలేని పరిస్థితి
- జాతీయ మీడియాతో మాజీ సీఎం వైఎస్ జగన్

## వ్యవస్థలను కుప్పకూల్చారు!

- ముఖ్య కార్యదర్శులు, సెక్రటరీలు, హెచ్‌వోడీలతో బాబు భేటీ
- 2014లో కంటే దారుణ పరిస్థితులు
- విభజన కంటే వైసీపీ పాలనలోనే ఎక్కువ నష్టం
- యూసీలు కూడా ఇవ్వలేదని ఢిల్లీలో చెప్పారు
- అధికారులు సెన్సిటివ్‌గా పనిచేయాలి
- మీమీ శాఖల్లో వ్యవస్థలను క్రియాశీలం చేయండి
- యంత్రాంగానికి చంద్రబాబు దిశానిర్దేశం









## ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల కేంద్రం లో తక్కువ ధరలకే నాణ్యమైన నిత్యావసర సరుకుల పంపిణీ చేపట్టిన తాహసీల్దార్

**ఆత్మకూరు,జనసముద్రం న్యూస్, జూలై 24:** వినియోగదారులు వ్యవహారములు ఆహార మరియు పౌర సంబంధాల శాఖ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ఈ రోజు ఆత్మకూరు మండల కేంద్రం లోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం నందు తాహసీల్దార్ గారి చేతుల మీదుగా కేజీ కందిపప్పు 160 రూపాయలకి , కేజీ బియ్యం 48 రూపాయలకి ప్రజలకి ప్రజలకు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో రైస్ మిలర్స్ మరియు హెూల్ సేల్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు



**వనపర్తి జిల్లా నూతన SPగా వచ్చిన గిరిదర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన మహ్మదాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ గారు మరియు గ్రామ యువత బృందం రఘు వర్ధన్ సాగర్, G. మధు సాగర్ D.మధుసాగర్, లు పాల్గొన్నారు.**

## రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది.. అరాచకాన్ని అడ్డుకుందాం..: వైఎస్ జగన్

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతి భద్రతలు, కక్షసాధింపు చర్యలు, దాడులు, అరాచకాలపై అందరూ గళం విప్పాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. ప్రజాస్వామ్యవాదులందరితో కలసి అరాచకాన్ని అడ్డుకుందామన్నారు. 'ఎవరో గుర్తు తెలియని వ్యక్తి మీ ఇంట్లోకి చొరబడి దాడి చేస్తే ఎలా ఉంటుంది? దాన్ని మీరెలా ఎదుర్కొంటారు? దానిపై మీరెలా స్పందిస్తారు? దయచేసి ఇక్కడి గ్యాలరీలో ఫొటోలు, వీడియోలు చూడండి. ఆంధ్రప్రదేశ్‌లో దారుణ పరిస్థితి గురించి తెలుసుకోండి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో అండగా నిలవండి' అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విధ్వంసకాండను నిరసిస్తూ బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ధర్నా, దాడుల తాలూకు ఫొటో గ్యాలరీని ప్రారంభించిన సందర్భంగా ఆయన జాతీయ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి, చట్టం ముందు అందరూ సమానులే అన్న స్ఫూర్తికి విఘాతం కలిగిన నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితిని యావత్ దేశం దృష్టికి తెచ్చేందుకు ఇక్కడ నిరసన చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అరాచక, ఆటవిక పాలన సాగుతోందని, అంతులేని దారుణాలు జరుగుతున్నాయని చెప్పారు. అరాచకాలు, అమానవీయ ఘటనలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు చూపుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటివి కొనసాగడం సబబేనా అని ఆలోచించాలన్నారు.

## వ్యవస్థలను కుప్పకూల్చారు!

### యంత్రాంగానికి చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి, జూలై 24 : రాష్ట్రంలో గత ఐదేళ్లలో వ్యవస్థలను కుప్పకూల్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వచ్చే ఐదేళ్లూ అధికారులందరూ కష్టపడి పని చేసి రాష్ట్రాన్ని నిలబెట్టాలని కోరారు. బుధవారం సాయంత్రం సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, సెక్రటరీలు, విభాగాధిపతు(హెచ్‌వోడీ)లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అనేక అంశాలను ప్రస్తావించారు. తమ ప్రభుత్వ విధానమేంటో విశదీకరించారు. యంత్రాంగం ఎలా పని చేయాలో దిశానిర్దేశం చేశారు. 2014లో కంటే దారుణమైన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. రూ.లక్ష కోట్ల వరకు బిల్లులు, బకాయిలు ఉన్నాయని.. పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పారు. 13.5 శాతం వృద్ధి రేటు సాధించిన రాష్ట్రంలో ఈ రోజు పరిస్థితి ఇలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన కంటే ఎక్కువ నష్టం గత ఐదేళ్ల వైసీపీ వైసీపీ పాలన వల్ల జరిగిందన్నారు. కేంద్రం ఆక్సిజన్ అందిస్తే తప్ప ముందుకు వెళ్లలేని పరిస్థితి కనిపిస్తోందని చెప్పారు. 'కేంద్రం సాయం చేయడానికి ముందుకు రావడం మంచి పరిణామం. పోలవరం, అమరావతితో పాటు వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వడానికి ముందుకొచ్చింది. రాయలసీమలో పారిశ్రామిక కారిడార్‌కు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది' అని తెలిపారు.

# నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం



హామీల అమల్లో కక్షపూరిత వైఖరినే అవలంబిస్తున్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు విభజన చట్టంలోని అంశాలేవీ అమలు కాలేదు. మేం అధికారం చేపట్టాక రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సఖ్యతగా వ్యవహరిస్తున్నాం. కేంద్ర పెద్దలను కలసి సాయం కోసం విజ్ఞప్తులు చేశాం. స్వయంగా నేను మూడు సార్లు ప్రధానిని.. 18 సార్లు కేంద్ర మంత్రులను కలిశా. తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశా. మేం ప్రజాస్వామ్య స్ఫూర్తితోనే కలిశాం తప్ప.. ఎవరి దగ్గరో వంగిపోవడానికో.. లొంగిపోవడానికో కాదు. రాష్ట్రానికి వచ్చిన ప్రధానిని కలసి ఓ మెట్టు దిగి.. పెద్దన్నగా సంబోధించి రాష్ట్రానికి మేలు చేయాలని కోరాను. ప్రధానిని పెద్దన్న అన్నందుకు కొందరు నన్ను విమర్శించారు. నాకు సీఎం పదవి ఎవరి దయా దాక్షిణ్యాలతోనో రాలేదు. ప్రజల వల్ల, మా పార్టీ వల్ల, 64 మంది ఎమ్మెల్యేలు నన్ను నాయకుడిగా ఎన్నుకోవడం వల్ల వచ్చింది. ఎవరినో పెద్దన్న అన్నందుకు రాలేదు. బడ్జెట్‌లో అన్యాయాన్ని సరిదిద్దాలని కేంద్రాన్ని కోరేందుకే శాసనసభలో చర్చ లేవనెత్తాం. కానీ కొందరు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్నే దోషిగా నిలబెట్టాలని, ప్రధాని మోదీని కాపాడాలని ప్రయత్నించడం రాష్ట్రమంతా చూసింది.

**అది కక్షపూరిత వైఖరి**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అన్ని రాష్ట్రాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేసింది. తొలి ప్రధాని నెహ్రూ అభివృద్ధికి బాటలు వేస్తే.. ఆయన స్ఫూర్తితో ఇందిరాగాంధీ ఎన్నో సరళీకృత విధానాలను తీసుకొచ్చారు. తర్వాత సోనియాగాంధీ నేతృత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేశారు. తెలంగాణ అభివృద్ధికి కావాల్సినవన్నీ విభజన చట్టంలో పొందుపరిచి సోనియా తెలంగాణ ఇచ్చారు. కానీ 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం.. ఆ హామీల అమల్లో నిర్లక్ష్యం వహించింది. తెలంగాణపై కేంద్రానిది వివక్ష మాత్రమే కాదు.. కక్షపూరిత వైఖరి.

**రూపాయి చెల్లిస్తే.. వస్తున్నది 43 పైసలే**

రాష్ట్రం నుంచి ఒక రూపాయిని పన్నులుగా చెల్లిస్తే కేంద్రం తెలంగాణకు తిరిగిస్తున్నది 43 పైసలే. బిహార్‌కు రూపాయికి రూ.7.26 అందుతున్నాయి. యూపీకి కూడా అంతే. ఐదేళ్లలో తెలంగాణ నుంచి రూ.3.68లక్షల కోట్లు పన్నుల రూపంలో కేంద్రానికి వెళితే.. రాష్ట్రానికి ఇచ్చేది రూ.1.68లక్షల కోట్లు మాత్రమే. మోదీ ఏమైనా గుజరాత్‌లోని ఎస్టేట్లు అమ్మి తెలంగాణకు ఇచ్చారా? ఆయన జాగీర్దారు అమ్మి ఇచ్చారా? మన హక్కులు మనకు ఇవ్వకపోవడం వల్లే ఈ అంశంపై సభలో చర్చించాల్సిన పరిస్థితి. ఐదు దక్షిణాది రాష్ట్రాలు పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లిస్తున్నది రూ.22.26 లక్షల కోట్లు అయితే.. కేంద్రం వీటికి తిరిగి ఇచ్చింది రూ.6.42 లక్షల కోట్లు మాత్రమే. అదే యూపీ పన్నుల రూపంలో కేంద్రానికి ఇచ్చినది రూ.3.41 లక్షల కోట్లు అయితే.. కేంద్రం యూపీకి తిరిగిచ్చింది రూ.6.91 లక్షల కోట్లు. ఐదు దక్షిణాది రాష్ట్రాలకు ఇచ్చిన నిధుల కంటే ఒక్క యూపీకి ఇచ్చినది ఎక్కువ. ఇదీ కేంద్రం వివక్ష కాదా.. దేశం 5 ట్రిలియన్ ఎకానమీ సాధించాలంటే హైదరాబాద్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ప్రధానికి స్పష్టంగా చెప్పాం. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదు.." అని రేవంత్ పేర్కొన్నారు.

# మేమెప్పుడూ ప్రజాపక్షమే



నిలిపాం. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎవరితోనూ రాజీ పడేది లేదు. ప్రభుత్వంతో కలిసి వస్తాం.. నిలబడతాం. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా మేమెప్పుడూ తెలంగాణ ప్రజల పక్షానే ఉంటాం. రాష్ట్ర విశాల ప్రయోజనాలే బీఆర్ఎస్‌కు పరమావధి..' అని స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష గురించి బుధవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో బీఆర్ఎస్ పక్షాన కేటీఆర్ మాట్లాడారు.

**పార్లమెంటులో బీఆర్ఎస్ లేకపోవడమే కారణం**

'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన చర్చను మేము స్వాగతిస్తున్నాం.. సమర్థిస్తున్నాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తెలంగాణ అనే పదాన్ని నిషేధిస్తే, ఇప్పుడు పార్లమెంటులో తెలంగాణ ప్రస్తావనే లేకుండా పోయింది. ఇందుకు పార్లమెంటులో బీఆర్ఎస్ లేకపోవడం, గులాబీ జెండా ఎగరకపోవడమే కారణం. గణిత శాస్త్రం ప్రకారం 8 ం 8 =16 . కానీ ఇప్పుడు 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు కలిపితే గుండు సున్నా వచ్చింది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ చూసిన తర్వాత ప్రతి తెలంగాణ బిడ్డకు కలిగిన భావన ఇదే. అయితే ప్రభుత్వం అసెంబ్లీలో దీనిపై చర్చ పెట్టడం వెనుక కారణం వేరే ఉంది.

**మేమెవరితోనూ కలిసేది లేదు.. విలీనమయ్యేది లేదు**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీ వెళ్లిన 21 ట్రిప్పులు, విమాన ఖర్చులు వృథా కావడంతో, పైసా రాకపోవడంతో ప్రజల ముందు మొహం చెల్లక ఈ చర్చ పెట్టారు. చర్చ పెట్టాల్సింది ఇక్కడ కాదు. పార్లమెంటులో ఉన్న 99 మంది కాంగ్రెస్ ఎంపీలు కలిసి కొట్లాడాలి. మేము ఎక్కడికీ వెళ్లేది లేదు.ఎవరితోనూ కలిసేది లేదు. విలీనమయ్యేది లేదు. ఇక్కడే ఉంటాం. ఆరు గ్యారంటీలు అమలయ్యేదాకా మిమ్మల్ని అడుగుతూనే, కడుగుతూనే ఉంటాం. ఐటీఐఆర్ తెస్తారా.. చస్తారా ప్రజలు చూస్తారు. మా జెండా, ఎజెండా తెలంగాణమే. ఈ విషయంలో ఎక్కడకు, ఎలా తీసుకెళ్లినా తెలంగాణ ప్రజల కోసం ప్రభుత్వంతో కలిసి వస్తాం..' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

**మాపై ఎదురుదాడి ఎందుకు?**

కేటీఆర్ మాట్లాడుతున్న సందర్భంలో అధికార కాంగ్రెస్ సభ్యులు పలుమార్లు అడ్డు తగిలారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబులు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించే ప్రయత్నం చేశారు. ఈ దశలో ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ రెండు పార్టీల ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం జరిగి సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. కేంద్ర బడ్జెట్‌లో ఏం జరిగిందో చెప్పకుండా కేటీఆర్ పదేళ్ల చరిత్రను చెబుతున్నారంటూ కాంగ్రెస్ ఎదురుదాడికి దిగింది. ఇందుకు స్పందించిన కేటీఆర్.. తాము ఎక్కడైనా తప్పు, పొరపాటు చేసి ఉంటే ప్రజలు అందుకు తగిన శిక్ష విధించి ఇక్కడ కూర్చోబెట్టారని, తమపై ఎదురుదాడి ఎందుకని ప్రశ్నించారు.

**ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేయండి**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగినందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా మంత్రిమండలి అంతా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేయాలని, దానికి తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని కేటీఆర్ చెప్పారు. 'తెలంగాణకు నిధులు వచ్చేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష చేయాలి. అందుకు మా పార్టీ తరఫున వెయ్యి మంది వస్తాం. మేం బీజేపీతో ఎలాంటి చీకటి ఒప్పందం చేసుకోలేదు. సీఎం రేవంత్‌రెడ్డి మాపై అలాంటి ఆరోపణలు చేయడం సరికాదు. రామ్‌నాథ్ కోవింద్ దళితుడని, వెంకయ్య నాయుడు తెలుగువారైనందున వారిద్దరికీ మద్దతు ఇచ్చామే తప్ప బీజేపీకి కాదు. రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేసిన యశ్వంత్‌సిన్హాకు రాహుల్‌గాంధీతో కలిసి ఆయనకు మద్దతుగా సంతకం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**చీకటి స్నేహాలు మాకు తెలియవు:** చీకటి స్నేహాలు మాకు తెలియవు. రేవంత్‌రెడ్డికి ఢిల్లీలో బీజేపీ ఎంపీలు పని చేయిస్తారు. ఆయనే బీజేపీతో స్నేహం చేస్తున్నారు. మేం బీజేపీలో విలీనం చేయం. రేవంత్‌రెడ్డిలాగా పరాన్నజీవులం కాదు.. అధికారం కోసం పార్టీలు మారడానికి. మోదీ పేరు చెప్పడానికే రేవంత్‌రెడ్డి ఎందుకు భయపడు తున్నారు?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ @ 2.90 లక్షల కోట్లు

హైదరాబాద్: వాస్తవిక కోణాన్ని ప్రతిబింబిస్తూనే అదనపు ఆదాయ రాబడులు, ఆర్థిక ప్రగతిని దృష్టిలో ఉంచుకుని 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభు త్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2.90 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు చేసేందుకు సిద్ధమైంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.2,75,890 కోట్లను ప్రతిపాదించిన ప్రభుత్వం దాని కంటే 5 శాతం మేర కేటాయింపుల పెంపుతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రతిపాదించనున్నట్లు ఆర్థిక శాఖ వర్గాల ద్వారా తెలిసింది. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనమండలిలో పరిశ్రమలు, ఐటీ, శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అంతకంటే ముందు ఉదయం 9 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం బడ్జెట్‌కు ఆమోదం తెలపనుంది.

**రాబడుల్లో సంస్కరణలు**

అప్పుల భారం పెరిగిపోతున్న నేపథ్యంలో అదనపు ఆదాయాన్ని రాబట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టింది. జీఎస్టీ లీకేజీలు అరికట్టాలని, గనుల రాయల్టీ చెల్లింపు ఎగవేతలను నిరోధించాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ ఏడాదిలో భూముల మార్కెట్ విలువల సవరణ జరిగితే రూ.5 వేల కోట్ల వరకు అదనపు ఆదాయం వస్తుందని అంచనా వేస్తోంది. మరోవైపు ఈ బడ్జెట్‌లో పన్నేతర ఆదాయం కింద భూముల అమ్మకాలను ప్రతిపాదించే అవకాశం కూడా ఉంది. మద్యం రేట్లు పెంచడం, ఎలైట్ షాపుల ఏర్పాటు లాంటి విధాన నిర్ణయాలను తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో రూ.15 వేల కోట్ల వరకు ఆదాయం పెరిగే అవకాశాలున్నాయి. ఈ పెరిగిన ఆదాయానికి తోడు, ఆర్థిక వృద్ధి కూడా కేటాయింపులకు ఊతమిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**అన్ని పద్దులూ కీలకమే!**

ఈసారి బడ్జెట్‌లో అన్ని శాఖల పద్దులూ భారీగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా రుణమాఫీతో కలిపి వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.64 వేల కోట్లు, సాగునీటి శాఖకు రూ.26%-%28 వేల కోట్లు, విద్యా శాఖకు రూ.21 వేల కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.45 వేల కోట్ల వరకు, సంక్షేమ శాఖలకు రూ.40 వేల కోట్లు, మున్సిపల్ శాఖకు రూ.12 వేల కోట్లు ప్రతిపాదించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈసారి రుణమాఫీకే రూ.31 వేల కోట్లు ఖర్చు కానున్నాయి. అందులో ఇప్పటికే రూ.6 వేల కోట్ల వరకు ఖర్చయింది. ఆగస్టు నెలాఖరు నాటికి మిగిలిన రూ.25 వేల కోట్లు వెచ్చించాల్సి ఉంది. ఇక ఆరు గ్యారంటీలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.53 వేల కోట్లు కేటాయించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, గృహలక్ష్మి, పథకాలు ఇప్పటికే అమల్లో ఉండగా, మరిన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్న విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించవచ్చని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.20 వేల కోట్లు అవసరం కాగా, అందులో ఏ మేరకు నిధులు ప్రతిపాదిస్తారన్న దానిపై స్పష్టత రాలేదు. సాగునీటి శాఖకు సంబంధించి రూ.9 వేల కోట్లు ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరం కాగా, అప్పులు, వేతనాలు, ఈ ఏడాది పూర్తి చేయాల్సిన ప్రాధాన్యతా ప్రాజెక్టులకు రూ.28 వేల కోట్లు అవసరమవి ఆ శాఖ కోరింది. శాఖల వారీ కేటాయింపులకు తోడు అప్పుల చెల్లింపు, ఉద్యోగుల వేతనాలు, పింఛన్లు, కొత్త ఉద్యోగాల



కల్పన కోసం వేతనాలు, సాధారణ వ్యయం, విద్యుత్ సబ్సిడీలు (గృహజ్యోతి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్) తదితర అనివార్య చెల్లింపులు కూడా చేయాల్సి ఉంది.

**పింఛన్ల పెంపు కష్టమేనా?**

ఎన్నికలకు ముందు ఆసరా పింఛన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే ప్రస్తుతం అమల్లో ఉన్న పింఛన్ ప్రకారం ఏడాదికి రూ.11 వేల కోట్ల నిధులు అవసరమవుతున్నాయి. కాగా హామీ ఇచ్చిన ప్రకారం పెంచితే నెలకు రూ.1,000 కోట్ల చొప్పున ఏడాదికి మరో రూ.12 వేల కోట్లు అవసరమవుతాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్‌లో పింఛన్ల పెంపు ప్రతిపాదన ఉంటుందా లేదా అన్నది సందేహాస్పదంగా మారింది. అయితే వాస్తవిక కోణంలో బడ్జెట్ రూపకల్పనకు ప్రాధాన్యమిచ్చినందున ఈ ఏడాదికి పింఛన్ల పెంపు ఉండకపోవచ్చనే తెలుస్తోంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.45వేల కోట్ల వరకు ప్రతిపాదించే అవకాశముందని ఆర్థిక శాఖ వర్గాలంటున్నాయి.

**ఆర్థిక వృద్ధి ఆసరాగా..!**

పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం ఈసారి 6.5 నుంచి 7 శాతం వరకు ఆర్థిక వృద్ధి ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. జాతీయ స్థాయి వృద్ధి కంటే తెలంగాణ వృద్ధి మరో 2%-%3 శాతం వరకు ఎక్కువగానే ఉండే అవకాశాలున్నాయి. ఈ వృద్ధికి తోడు రెవెన్యూ రాబడుల్లో చేపడుతున్న సంస్కరణల కారణంగా వచ్చే అదనపు ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఓటాన్ అకౌంట్‌లో పెట్టిన రూ.2.75 లక్షల కోట్ల బడ్జెట్‌ను మరో రూ.10 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల వరకు పెంచుతూ పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## తాత గారి ఆశయాలను కొనసాగిస్తా

### హుజురాబాద్ నియోజకవర్గ

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జూలై 24:రాజకీయ దురంధరుడు, స్నేహశీలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు ఆశలను కొనసాగించడమే తన లక్ష్యమని,వారసత్వంగా వచ్చిన ప్రజల ప్రేమాభిమానాలు పొంది వారికి సేవ చేస్తాననీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.మాజీ రాజ్యసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో వోడితల ప్రణవ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు,మాన కొండూర్ మాజీ శాసన సభ్యుడు ఆరపల్లి మోహన్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారు ఇది అడిగిన వారికి లేదనకుండా సహాయం చేయడమే కాకుండా,పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు గారు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహారావు గార్కి చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేశారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ బాలిక పాఠశాలకు ఉచితంగా వాటర్ ప్యూరిఫైర్ అందించారు.తన స్వగ్రామమైన సింగపూర్ కు చెందిన నిరుపేద అమ్మాయి వేల్పుకొండ సంజీవని గత సంవత్సరం ఎంబిబిఎస్ లో మంచి ఉత్తీర్ణత సాధించగా సిద్దిపేట గవర్నమెంట్ కాలేజీలో సీటు వచ్చింది.తాత పేరు మీద విద్యకు అవసరం అయ్యే అన్ని ఖర్చులను ప్రణవ్ భరిస్తున్నారు.అంతేకాకుండా ప్రభుత్వ దవాఖానలోని రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు.విద్య,వైద్యం,పేదలకు సేవ చేయడంలో మరింత ముందు ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో వోడితల రాజేశ్వర రావు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి మోడీ సర్కార్ మొండి చెయ్యి

### జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు

### సర్వాయిపాపన్న మోకుదెబ్బ(గౌడ సంఘము)





జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జూలై 24:కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ కు నిధులు కేటాయించక పోవటం అన్యాయమని దీన్ని బట్టి ప్రతిపక్ష ప్రభుత్వాలు ఏర్పడిన రాష్టాల్లో మోడీ ప్రభుత్వ%శీ% స్పష్టమైన వివక్ష చూపిస్తోందని అర్థం అవుతుందని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ అన్నారు.ఈ బడ్జెట్ వివిధ రాష్టాలకు కేటాయింపులు చూసినట్టు ఐతే పేదల సంక్షేమాన్ని వదిలి మోడీ తన ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు కనపడుతోందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అత్తెసరు మార్కులతో గద్దెనెక్కుతే తెలంగాణ రాష్టం 17 ఎం.పి సీట్లలో గతంలో ఎన్నడు లేని విదంగా 8 ఎంపి సీట్లు ఇచ్చి అత్యదిక ఓటింగ్ శాతాన్ని ఇస్తే తెలంగాణకు బడ్జెట్ లో మోడీ మొండి చేయి చూపటం విస్మయానికి గురిచేసిందని వీరస్వామిగౌడ్ అన్నారు.తెలంగాణ రాష్టానికి చెందిన ఇద్దరు మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ ఎం.పి లు సైతం తెలంగాణకు జరిగిన అన్యాయం పై నోరెత్తటం లేదని పైగా ఎంతో సంతృప్తినిచ్చిందని అనడం విడ్డురంగా ఉందని వీరస్వామిగౌడ్ అన్నారు. బడ్జెట్ లో ఎప్పటిలాగే బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ మంత్రులు ఎంపీ లు ప్రత్యేక చొరవ చూపి నిధులు తెచ్చే ప్రయత్నం చేయాలని లేకుంటే ప్రజల నుండి వ్యతిరేకత ఎదురవుతుందని వీరస్వామిగౌడ్ అన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతరకరమైన

## కోనో కార్పస్ చెట్టులను తొలగించాలని మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత



జనసముద్రం న్యూస్ దేవరకొండ. జులై బీ24 దేవరకొండ పట్టణలో వున్న కొనాకార్పస్ప్రాణాంతరకరమైనవి కావడం వలన వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ దేవరకొండ వారికి వినతి పత్రం అందజేయడం అయినది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...కోనో కార్పస్ చెట్లు రోడ్డు మధ్యలో డివైడర్ లలో జనావాసం ఉన్నటువంటి కాలనీ ప్రాంతాలలో ఇతర ప్రాంతాలలో కూడా రోడ్ల పక్కన ఈ మొక్కలు ఉండడం వలన అవి విడుదల చేసినటువంటి విష పదార్థాలు మానవాళికి వైద్యశాస్త్ర పరిశోధనలో ఉదర మరియు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వస్తాయని తెలియపరిచినారు పక్షులు కూడా జీవ మనగడే అంతమయ్యేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది భూగర్భ జలాలు కూడా అడుగంటే పరిస్థితి ఏర్పడుతుంది.మొత్తం జీవ యావత్తుకే ప్రమాదం ఏర్పడేంత పరిస్థితి ఏర్పడుతుంది కొన్ని రాష్ట్రాల్లో పూర్తిగా ఈ మొక్కలను తొలగించినారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రాణానికి హాని కలిగించేటటువంటి మొక్కలను తొలగించాలని మున్సిపల్ కమిషన్ ను కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చొల్లోటి భాస్కరాచారి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు అంకం చంద్రమౌళి, కౌన్సిలర్ గాజుల మురళి,కౌన్సిలర్ జయప్రకాష్,రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణ చారి, చేరుపల్లి జయలక్ష్మి, మునిని సత్యం,గౌరోజు బ్రహ్మాచారి,వనం శ్రీను,ఇరగ దిండ్ల కృష్ణ, సయ్యద్ అజ్మతుల్ల,కూరెళ్ళ రామకృష్ణ చారి, మోతిలాల్, దేవకమ్మ,రాజేశ్వరి, అనిత, మానస, రామకృష్ణ, తోటపల్లి శ్రీనివాసులు, వనం స్రవంతి,వెంకటాచారి, దామోదర్, జంపాల యాదగిరి పాల్గొన్నారు.

## ఇద్దరు మిత్రులు పెట్టిన

## బడ్జెట్ ఇది - కాంగ్రెస్ పార్టీ చంద్రశేఖర్ యాదవ్





జనసముద్రం చిన్నంబావి /జులై 24మోదీ తన ఇద్దరు మిత్రుల కోసం ప్రవేశ పెట్టినట్లుగా ఉందని కేంద్ర బడ్జెటను ఉద్దేశించి చిన్నం బావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. బిహార్, ఆంధ్రప్రదేశ్ కు బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దపీట వేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఇద్దరు మిత్రు లను సంతోషం పెట్టడం మినహాయిస్తే ఇంకేమీ చేయలేదు. 140 కోట్ల జనాభాను పూర్తిగా విస్మరించారు.భారత్ దేశ బడ్జెట్48,20,512 లక్షల కోట్లు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, హరియాణా, పంజాబ్, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ను నిర్లక్ష్యం చేశారు. తమకు ఎక్కడ అవసరం ఉందో. అక్కడ మాత్రమే కుర్చీ కోసం కేటాయింపులు చేశారు' అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు.



## సైదాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో

## భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జులై 24:భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు సైదాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా కేకు కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేయడం చేశారు.కేటీఆర్ గారు భవిష్యత్ లో ఉన్నత స్థానంలో వుండాలని కోరుకుంటు వారికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ వేడుకలలో మండల బారాస అధ్యక్షులు సోమ రపు రాజయ్య ,మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి ,పాక్స్ అధ్యక్షులు బిళ్ళ వెంకట్ రెడ్డి ,మాజీ వైస్ఎంపీపీ. రావుల శ్రీధర్ రెడ్డి ,బారాస మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ చిక్కు ల సంపత్, మాజీ ఎంపీటీసీ ఓదెలు, మండల నాయకులు లక్మీనా రాయణ,వర్నె మోహన్ రావు, తొంట రజనీకాంత్, ఎసిక అయిల్లయ్య ,దొకిడి తిరుపతి, బుంపల్లి రవీందర్,పి కొమురయ్య, గుళ్ళ అశోకు, కోత్త మహిపాల్ రెడ్డి, మండల టీఆర్ఎస్ వి అద్యక్షుడు దుల సురేష్,నరేష్ మాజీ ప్రజాప్రతినిధులు.నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు యువకులు. విద్యార్థులు అభిమానులు,సోషల్ మీడియా సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు





## నూతనంగా పదవీ బాధ్యతలు

## చేపట్టిన ఎస్ఐ నరేష్ కు సన్మానించిన ప్యాలవరం సర్పంచ్.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జన సముద్రం ప్రతినిధి:- కథనం 24జులై. ఝరసంగం:-మండలం పరిధిలో పోలీస్ కి స్టేషన్ కి నూతనంగా బదిలి పై విచ్చేసిన పదవీ బాధ్యతలు స్వీకరించిన, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ నరేష్ ను, బుధవారం వారి కార్యాలయంలో ప్యాలవరం గ్రామ స్థానిక సర్పంచ్ రాజ్ కుమార్, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతు ఎస్సైగా విజయవంతంగా శాంతి భద్రతలు పర్యవేక్షిస్తూ విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్ మాణిక్యం యాదవ్, యువ నాయకులు వెంకటేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## డిండిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

జనసముద్రం జూలై 24: డిండి:- రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడు,మాజీ మంత్రివర్యులు,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా బుధవారం డిండి మండల కేంద్రంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి,టపాకాయలు కాల్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీను,తండు చంద్రయ్య, గుర్రం సురేష్,ఎం.డి రషీద్,మేడమోని నిరంజన్,పీర్ మహమ్మద్,బాసిత్, జయవర్ధన్, గొడుగు శ్రీశైలం, కాసుల ఐలేష్ చారి,కటికర్ల కరుణాకర్, మోహినొద్దీన్,జంతుక రెనయ్య,అన్వర్, జహం గీర్, జహీర్,దేవేందర్, హుస్సేని,సైదులు,వంశీ,జానీ, మహేష్, అభిమా నులు తదిత రులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా కొత్తకొండ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జె ఎస్ ఆర్

### డోలు వాయిద్యాలతో స్వాగతం పలిసిన ఆలయ అర్చకులు

### నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ప్రేమ ఆప్యాయత కి ప్రత్యేక కృతజ్ఞతలు



జన సముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జులై 24:భీమదేవరపల్లి మండలం కొత్త కొండ వీర భద్ర స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు ఆలయ అర్చకులు డోలు సన్నాయి వాయిద్యాల తో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పుట్టిన రోజున స్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా వుందని,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు చూపిస్తున్న ప్రేమ ఆప్యా యత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి,వేలేరు మండల అధ్యక్షులు రాజు, మధుకర్,వినోద్,కవిత,విరన్న,సదానందం, రమేశ్, కుమార్ రాజు బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## కేటీఆర్ జన్మదిన వేడుకలు

## జరిపిన బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:24)

బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద టిఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులను ఆహ్వానించి వారి చేతుల మీదుగా కే క్ కట్ చేపించి కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జై హిందు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మంత్రిగా రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బస్తిల అధ్యక్షులు. లక్ష్మణ్. విట్టల్ ముదిరాజ్. సిహెచ్ దాసు. సత్యరాజు. సాయిలు యాదవ్. రాయి రాజేష్. వినోద్. జైపాల్ రెడ్డి. మైలారం రాజు. అనిల్ రెడ్డి. నర్సింలు. రవికుమార్. డివిజన్ యూత్ అధ్యక్షులు. రాయి విగ్నేష్.



## ఆర్టీసీ బస్సును ఢీకొన్న బైక్ ఇద్దరు యువకులు మృతి

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:24) చందా నగర్ లో బుధవారం ఉదయం ఆర్టీసీ బస్సును ఓ బైకు రాంగ్ రూట్ లో వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు మృతి చెందారు.కాగా, మృతులను చందా నగర్‌కు చెందిన మనోజ్, రాజులుగా గుర్తించారు. ఇక, ఈ ప్రమాదంపై కేసు నమో దు చేసుకున్న పోలీసులు.. పోస్టుమార్టం నిమ్మితం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అయితే, మదీనాగుడ జీఎస్ఎం మాల్ నుంచి చందానగర్‌కు బైక్‌పై మనో జ్, రాజులు వెళుతున్నారు. చందానగర్ జీఎస్ఎం మాల్ సమీపంలో యుటర్న్ దగ్గర రాంగ్ రూట్‌లో వెళుతూ.. ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టారు.బైక్ నడుపుతున్న మనోజ్ తో పాటు వెనకాల కూర్చు న్న రాజు కూడా అక్కడిక్కడే చనిపోయాడు.





## భూగర్భ పైప్ లైన్ ను

## తనిఖీ చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:24) 124 డివిజన్ పరిధిలోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు సర్ ప్లస్ నాలా వద్దకు రెండు కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న భూగర్భ పైప్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పైప్ లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో మంజీరా వాటర్ పైప్ లైన్ డ్యామేజ్ అవ్వడం జరిగింది అని అన్నారు. డ్యామేజ్ అయినా పైప్ లైన్ ను నిన్న రాత్రి రిపేర్ చేసి పునరుద్ధరించారని తెలియచేసారు. జయనగర్, శాతవాహన నగర్, శుభోదయ కాలనీల వారికి యధావిధిగా వాటర్ సప్లై జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఐ ఏ ఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రామదాసు వెంకట చారి డిమాండ్

జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై :24 స్మితా సబర్వాల్ ఐఏఎస్ అధికారి సోషల్ మీడియాలో వికలాంగులను అవమానపరిచేలా వికలాంగులు విమానాలు నడపగలరా శాస్త్ర చికిత్సలు సరైన పద్ధతిలో చేయగలరా శారీరక సామర్థ్యం లేని వారిని ఆలిండియా సర్వీసులో ఎలా తీసుకుంటారని వికలాంగులకు రిజర్వేషన్లు అవసరమా అని వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడటం వికలాంగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరం రాజ్యాంగాన్ని కాపాడవలసిన ఓ అధికారిగా ఉండి రాజ్యాంగ వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటు. ఆమె వికలాంగులకు జన్మనిచ్చి ఉంటే వారి కష్టాలు ఏమిటో ఆమెకు తెలిసేవి అని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి వ్యాఖ్యానించారు. స్మితా సబర్వాల్ తక్షణమే వికలాంగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

## కేంద్ర ప్రభుత్వానిది ఇదేం దమననీతి..?

### తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారు..?

### బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి

### ఏపీ, బీహార్ కు నిధుల వరద.. తెలంగాణ ముఖాన బురదనా..

### కేంద్రం ధమన నీతి సరైంది కాదు..

### తెలంగాణ హామీలు నీటి మూటలేనా..లి

### కరీంనగర్ కు ఒక్క ప్రాజెక్టు తీసుకురాని దద్దమ్మ బండి సంజయ్

### ఏపీ, బీహార్ తప్ప మిగతా రాష్ట్రాలను చిన్నచూపు

### చూడటం బాధాకరం..తెలంగాణ ఏం తప్పు చేసింది..?

### బిజెపి ఎంపీలు చెప్పాలి..

### డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్రామచంద్రనాయక్



జనసముద్రం. జూలై 24 డోర్నకల్ డివిజన్)కేంద్ర ప్రభుత్వం ఏపీ బీహార్ కు వరదలాగా నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి బురద చూపారని డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఒక రాష్ట్రానికి ఒకరకంగా ఇంకో రాష్ట్రానికి ఒక రకంగా ధమన నీతికి పాల్పడడం సరైంది కాదని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలకు సమాన రీతిలో బడ్జెట్లో కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ దక్కింది శూన్యం అన్నారు . ఏ ఒక్క ప్రాజెక్టుకు కేటాయింపులు జరపకపోవడం దారుణమని పేర్కొన్నారు.రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీ లను గెలిపించినా ఒక్క ప్రాజెక్టుకు కేటాయింపులు జరపలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏం పాపం చేశారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది సరైన విధానం కాదని ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. బడ్జెట్లో తెలంగాణా ఊసే లేదు అసలు మొత్తం బడ్జెట్ లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం అని వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో హామీలను అమలుపర్చలేదన్నారు.తెలంగాణా హామీలెక్కడ అంటూ అయన ధ్వజమెత్తారు. అసలు వాటి ప్రస్తావనే రాకపోవడం దారుణమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.ములుగు యూనివర్సిటీకి అదనపునిధుల ప్రస్తావన లేదని, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. కరీంనగర్ రైల్వే లైన్ కు సంబంధించి ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు జరగకపోవడం శోచనీయం. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ విషయంలో పట్టింపు లేని తనంతో వ్యవహరించినట్లు స్పష్టం అవుతున్నదని ధ్వజమెత్తారు.ఏపీకి నిధుల వరద కురిపించి తెలంగాణా ముఖాన బురద కొట్టారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏపీ, బీహార్ తప్ప మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడటం బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి మిత్రపక్షాలను సంతృప్తి పరిచేందుకే ఆ రాష్ట్రాలకు అధికంగా నిధులు కేటాయించిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి దగ్గర్లోనే ఉందని పేర్కొన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదన్నారు. ఇది తెలంగాణ ప్రజలను అవమానకరిం చినట్లే అవుతుందని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి బాధ లేదు, సంతోషమే అన్నారు. తెలంగాణకు నిధులు కేటాయించకపోవడమే బాధాకరమని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ కు, బీహార్ కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం అని, కేంద్రం ధమననీతి కాంగ్రెస్ పార్టీ ఎండగడుతుందని విమర్శించారు.తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో ప్రధానమంత్రి కేంద్ర మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పించిన, అడిగిన వాటిని కూడా పట్టించుకోకపోవడం వారి అసమర్థ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణలో 8 స్థానాలను బీజేపీ జాతీయ పార్టీని గెలిపిస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు .8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు గుండు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారన్నారు. ఇది ఎంతో దూరంలో లేదు రాబోయే రోజుల్లో ఇది సాధ్యమవుతుందని ధ్వజమెత్తారు.తెలంగాణకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరిపినందుకు బాధ్యత వహిస్తూ తెలంగాణ బిజెపి ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మేకల మల్లిబాబు యాదవ్ –

కామేపల్లి జనసముద్రం జులై 24:మండలంలోని రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జాబితాలో తమ పేరు ను తెలుసుకోవాలని, కామేపల్లి డిసిసిబి పరిధిలో 934 మంది రైతులకు రుణమాఫీ మంజూరు అయిందని, దీనికిగాను రెండు కోట్ల 43 లక్షల 780 రూపాయలు రైతు రుణమాఫీ జరిగిందని డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం తెలిపారు. బుధవారం కామేపల్లి డిసిసిబి ని డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి వహించిందని, గిట్టుబాటు ధర లేక, అప్పులతో సతమతమయ్యారని, డిసిసిబి బ్యాంకులో పాస్ పుస్తకాలు తాకట్టుపెట్టి తీసుకున్న రుణాలను బలవంతంగా రికవరీ చేసిందని, కానీ మాట తప్పని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమం దేశంలోనే అతి గొప్ప రైతు కార్యక్రమంగా నిలిచిపోయిందని వారు అభివర్ణించారు. ఎంత లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ రైతు పక్షపాతిక కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి నిలిచిపోతుందని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మేనేజర్ రామస్వామి, సొసైటీ సీఈవో నాగయ్య, బ్యాంక్ సిబ్బందిచైర్మన్ డైరెక్టర్ ను శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తోపాటు పుచ్చకాయల అప్పారావు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు

## బిజేపి మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలుగా శామకుర చిత్రలేఖ మధు ముదిరాజ్

### నియామకం పత్రం అందజేసిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్,

జనసముద్రం జిల్లా ప్రతినిధి,:-యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఏం) మండలంలోని కోరటికల్ గ్రామానికి చెందిన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపా అధ్యక్షురాలు గా నియమకం అయ్యారు.ఈ మేరకు మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర (బుల్లెట్ మాధురి) నియామక పత్రాన్ని విడుదల చేశారు.మంగళవారం చౌటుప్పల్ లో జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని శామకూర చిత్రలేఖ మధు ముదిరాజు అందుకున్నారు.ఈ సంధర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మాట్లాడుతు జిల్లాలో బిజేపి మహిళా మోర్చా బలోపితానికి కృషి చేయాలన్నారు.బిజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు గా ఎన్నికైన శామకూర చిత్రలేఖ మధు ముదిరాజ్ మాట్లాడుతు రాష్టంలో మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో గత బిఆర్ఎస్,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు.బిజెపి మహిళా మోర్చ ఆధ్వర్యంలో జిల్లాలో మహిళా సమస్యలపై,వారి ఆర్థిక రాజకీయ ప్రయోజనాలపై త్వరలో కార్యాచరణ చేపడుతామని అన్నారు.నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన బిజేపి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కి,బిజేపి మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర



కి,బిజేపి ఆత్మకూరు (ఎం) మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ కి,జిల్లా ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.జిల్లాలో బిజేపి, మహిళ మోర్చ బలోపితానికి కృషి చేస్తానని అన్నారు.

## నిండుకుండను తలపిస్తున్న బయ్యారం పెద్ద చెరువు.

**రుద్రమదేవి కాలం నాటి ఈ పెద్ద చెరువు గార్ల బయ్యారం మండలాలకు జీవ నాధారంగా మారింది .**

**ఈ బయ్యారం పెద్ద చెరువును చూడడానికి ఖమ్మం మహబూబాబాద్ జిల్లాల నలు మూలల నుండి అశేష జనం వచ్చి వీక్షిస్తు ఆనందం వ్యక్తం చేస్తున్నారు**

**బయ్యారం పెద్ద చెరువు నిండి అలుగు పోయటం వల్ల గార్ల బయ్యారంలోని రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు**

జన సముద్రం న్యూస్ జులై 25 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలోని పెద్ద చెరువు నిండుకుండను తలపిస్తుంది మహబూబాబాద్ ఖమ్మం జిల్లాలలోని పలు గ్రామాల నుండి యూత్ పిల్లలు సందర్శించడానికి నలుమూలల నుండి వచ్చి చూసి వెళుతున్నారు ఈ పెద్ద చెరువు కు ఒక ప్రత్యేకత ఉన్నది రాణి రుద్రమదేవి కాలం నాటి కాకతీయులు ఈ పెద్ద చెరువును నిర్మించారు. బయ్యారం పెద్ద చెరువు యాటవాలుగా రెండు గుట్టలను ఆనుకొని ఉండటం వల్ల చెరువుకు పెద్ద ఆయకట్ట నిర్మించారు ఇట్టి నిర్మాణం వల్ల గార్ల బయ్యారం మండలాలలోని వ్యవసాయ భూమికి కొన్ని వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది అలాగే ఈ రెండు గుట్టలను ఆనుకొని ఆయకట్ట నిర్మాణం ఉండటం వల్ల ఆ ప్రదేశం సందర్శించడానికి చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది బయ్యారం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల వాళ్లు వర్షాకాలం ప్రారంభం కాకముందు చెరువు చుట్టూ ప్రక్కలకు పిక్నిక్ రూపంలో ( వనభోజనాలు )కు దశలవారీగా వెళ్తూ ఆనందం వ్యక్తం చేస్తూ ఉంటారు ఆ లొకేషన్ చాలా అందంగా ఉంటుంది అలాగే ఈ పెద్ద చెరువు నీళ్లు తగ్గినప్పుడు చెరువులోని మట్టిని ఇండస్ట్రియల్ ఇటుక తయారీ మరియు పెంకుల తయారీకి ఉపయోగిస్తారు ఈ ఇండస్ట్రియల్ కంపెనీల వల్ల ఎంతోమంది పేదవారికి జీవనోపాధి కలుగుతుంది సుమారుగా 40 నుండి 50 వరకు ఇటుక తయారీ కంపెనీల తయారీవల్ల వలస కూలీలు బయ్యారం మండలంలోని ఇటుక కంపెనీలకు పనిచేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి వస్తూ వెళుతూ ఉంటారు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ చెరువు వల్ల చాలా ఉపయోగాలు ఉండటంవల్ల చాలామందికి జీవనాధారంగా మారింది చుట్టుపక్కల వ్యవసాయ భూములకు ఈ చెరువు నీరు ఉపయోగించి పంట లు పండిస్తూ ఉంటారు అలాగే మత్స్యకారులకు చేపల పెంపకానికి ఆధారంగా మారింది ఈ చెరువు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉండటంవల్ల




మత్స్యకారులు ఆదివాసులు కలిసి ఒక సొసైటీని ఏర్పాటు చేసుకొని ఈ చెరువులో చాపల పెంపకం ప్రారంభించారు సుమారుగా 500 మంది సభ్యులతో ఒక సొసైటీ ఏర్పాటు చేసుకొని జీవనాధారం కొనసాగిస్తున్నారు గార్ల బయ్యారం ప్రజలు ఈ చెరువు విస్తీర్ణంలో చాలా పెద్దదిగా ఉండటంవల్ల ప్రభుత్వం చొరవ కల్పించుకొని రెండు పెద్ద బోట్లను ఏర్పాటు చేస్తే చూడ డానికి వచ్చిన సందర్శకులకు సహకారంగా ఉంటుందని మండల ప్రజానీకం ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## మహబూబాబాద్ బస్ డిపో మేనేజర్ కార్యాలయం ముందు నిరసన.

జన సముద్రం జులై 24 (డోర్నకల్ డివిజన్)ఎస్ ఎఫ్ ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో మేనేజర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. కురవి మండల కేంద్రంలో బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలని. బస్టాండ్ లో సిసి రోడ్డు నిర్మించాలని,కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించని ఎడల విద్యార్థులతో కలిసి బస్ డిపో ముట్టడిస్తాం అని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గంధసరి జ్యోతిబసు. నాయకులు నవీన్, ప్రణయ్, నవనీత్, అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ నాల్గవ దశ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:24) కూకట్ పల్లి . కె.పి.హెచ్.బి, టెంపుల్ బస్ స్టాప్ 115 డివిజన్ జనసైనికులు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమమును కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి దయాకర్, కొల్లా శంకర్, సలాది శంకర్, సుంకర సాయి, పుప్పాల అంజి, మెండా వెంకట్, దాసరి వెంకట్,రాము, విస్సు, పులగం సుబ్బు, ఆడవాల షణ్ముఖ, అనిల్ ,మారుతి, వెంకటేష్, నాయుడు మరియు కూకట్ పల్లి జనసైనికులు పాల్గొన్నారు.



## సీనియర్ న్యాయవాదుల సమావేశం

జనసముద్రం యాదాద్రి జిల్లా ప్రతినిధి,

యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు లో సీనియర్ న్యాయవాదు లు గత నాలుగు దశాబ్దాల కు పైగా ప్రాక్టీస్ చేస్తున్నారు . పులిమామిడి . బాలకృష్ణ రెడ్డి ( 85 ) , రెడ్డి వాడ - భువనగిరి టౌన్ ) వ%శీ%చ . దామోదర్ రెడ్డి ( చల్లారు - రాజపేట మండలం ) , గోరుపల్లి . శ్రీనివాస్ రెడ్డి ( ఆనాజీ పురం - మోత్కురు ) చింతపంటి . నరేందర్ ప్రసాద్ గారు ( కమిట%శీ%గూడెం - ఆలేరు ) నాగరం . అంజయ్య రైల్వే స్టేషన్ రోడ్ - భువనగిరి టౌన్ ) నక్కల . మల్లేశ్వర్ యాదవ్ ( విద్యా నగర్ - భువనగిరి టౌన్ ) మరియు బొబ్బల . కేశవరెడ్డి ( మోట కొండురు ) . 1999 ( 25 ) గత పాతిక సంవత్సరాలుగా నేను న్యాయవాది గా భువనగిరి కోర్టు లో ప్రాక్టీస్ చేస్తున్నప్పటి నుండీ నేటి వరకు నాకు , న్యాయవాద వృత్తి లో మెలుకువలు , మరీ ముఖ్యంగా నాకు వ్యక్తిగతంగా సమాజం లో న్యాయవాది వ్యక్తిత్వ వికాసం , హెూదా , గౌరవ మర్యాదలు గురించి పైన పేర్కొన్న మా సీనియర్ న్యాయవాదుల నుండీ ఎన్నో ఏళ్లుగా చాలా విషయాలు నేర్చుకున్నాను . మా సీనియర్ ఆఫీసు సి. నరేందర్ ప్రసాద్ గారిది , ఐనప్పటి కి పెద్దలు శ్రీ బాలకృష్ణ రెడ్డి సార్ , గోరుపల్లి . శ్రీనివాస్ రెడ్డి పై వారందరూ కూడా నన్ను వారి కుటుంబ సభ్యులు గా , వారి కుమారుడు గా ఆధరి%శీ%చారు . నా ఈ జీవితం లో పైన న్యాయవాదుల పాత్ర విడదీయలేనిది . వారికి సర్వదా జీవితా%శీ%త%శీ% రుణ పడి ఉంటాను . నేను 1991-93 ఎంఏపొలిటికల్ సైన్స్ , కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ , 1994 - 96 ఎల్.ఎల్.బి కాకతీయ యూనివర్సిటీ న్యాయ కళాశాల , హన్మకొండ , వరంగల్ అనంతరం 1996 - 98 ఎల్ఎల్ఎం ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల లో ఉన్నత విద్యాభ్యాసం చేసి 1999 బార్ కౌన్సిల్ లో న్యాయవాది గా నమోదు చేసుకుని భువనగిరి కోర్టు కు రావడం జరిగింది . నాటి నుండి నేటి వరకు భువనగిరి బార్ అసోసియేషన్ లో నా తోటి న్యాయ వాదులు మరియు సీనియర్ న్యాయవాదులు నాకు అందరూ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారు . భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగి%శీ%చాలని కోరుకుంటున్నాను .. పడాల . శ్రీనివాస్ పటేల్ , న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు బీమా ను సద్వినియోగం చేసుకోండి:మూడవత్ రాజేందర్ నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని జంపల్లి గ్రామంలో రైతులు రైతు బీమా నమోదు కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక రైతులు అందరూ బాగుండాలి అనే ఉద్దేశంతో ప్రతి రైతుకు ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది.అదేవిధంగా రైతు బీమా భూమి ఉన్న ప్రతి రైతు కూడా రైతు బీమా చేసుకోవాలి గతంలో చేయని వారు కూడా రైతు బీమా చేసుకోవచ్చు రైతు బీమా నమోదు కార్యక్రమం నేటి నుండి 05.08.2024 వరకు చేసుకోవచ్చు రైతు బీమా కు కావలసినవి పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు తగిన వివరాలు జతపరిచి అప్లికేషన్ ఫామ్ నింపి సంబంధిత వ్యవసాయ అధికారికి అందజేయాలి.రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో మోహరునిసా బేగం జంపల్లి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## నాగంపేట గ్రామంలో బురదమయమైన రోడ్డు. రోడ్డును బాగుపరచాలని గ్రామస్తుల ఆవేదనలు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 24 జూలైకరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోగల జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. గత వారం రోజుల నుండి కురుస్తున్న వానల మూలంగా నాగంపేట గ్రామంలోని రాచపల్లి క్రాసింగ్ వద్ద రోడ్డు గుంతలతో, బురద మట్టితో నిండుకుంది. రోడ్డు డ్యామేజ్ కావడంతో రవాణా సౌకర్యం ఇబ్బంది గా కూడా ఉంది. గతంలో కూడా ఇదే పరిస్థితి నెలకొందని, ఈ రోడ్లకు మరమ్మత్తులు చేసే నాయకులు, అధికారులు కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా, అధికారుల అలసత్వంతో నాగంపేట, రాచపల్లి, టేకుర్తి గ్రామాలకు వెళ్ళే రహదారిలో ఈ జంక్షన్ పూర్తిగా గుంతలతో, బురదతో నిండిపోయింది. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ తదితరులు తక్షణమే స్పందించి గుంతలను పూడ్చాలని, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు తమ గోడను వెల్లబోసు కుంటున్నారు.

## ఎల్కతుర్తిలో అరుదైన ప్రాచీన శిల్ప సంపద లభ్యం ప్రతిష్ట చేయాలని ముక్తకంఠంతో కోరుతున్న భక్తులు



ఎల్కతుర్తి జులై 24 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండల కేంద్రంలో భూమిలో కూరుకుపోయిన సూర్య భగవానుడి శిల్పం కళ్యాణి చాలుక్యాల కాలం నాటివిగా గుర్తింపు విగ్రహాల పున: ప్రతిష్ట చెయ్యాలని ముక్తకంఠముతో కోరుతున్న భక్తులుఎల్కతుర్తి మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో కనకదుర్గ ఆలయం ఉంది. ఆలయంలో నిలువెత్తు పుట్ట ఉంది. కనకదుర్గ దేవతగా భావించి ప్రతిఏటా ఆషాడం, శ్రావణమాసాల్లో వంటలకు వెళ్తారు. ఈ పక్కనే డంపింగ్ యార్డ్ ఉంది. ఈ రెండింటి మధ్యలో భూమిలో కూరుకుపోయిన సూర్య భగవానుడి విగ్రహం, చాముండి(పోచమ్మ), వినాయకుడు, నంది, హనుమాన్ విగ్రహాలు ఉన్నాయి. ఆదిత్య(సూర్య)ని శిల్పం...కిరీటమకుటం, హార, గ్రైవేయకాలు, చెవులకు జూకాలు, కర కంకణాదులు, రెండు చేతుల్లో రెండు తామరమొగ్గలు, సమపాద స్థానకభంగిమ కలిగిన అరుదైన ప్రాచీన విగ్రహ శిల్ప సంపద కళ్యాణీ చాళుక్యుల కాలం నాటివని, దాదాపు 10,11వ, శతాబ్దాల కాలం నాటివని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ నిర్ధారించారు. పొట్టికొమ్ములు, ముఖపట్టకంతో, రిక్కించిన చెవులు, మెడకు కట్టిన రెండు వరుసల పూసల దండలు, ఎత్తైన మూపురం, నడుం మీద కీర్తి ముఖంతో ముందుకు మెడ కిందకు, వెనక తోక కిందివైపు వేసిన చిరుగంటల పట్టెడలతో కూర్చుని ఉన్న నంది విగ్రహం చక్కని శిల్ప నైపుణ్యంతో ఉన్నది. వీటి గూర్చి గ్రామస్తులను విచారించగా, గ్రామంలోని శివాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపనలో భాగంగా, పాత విగ్రహాలను తీసి ఇక్కడ పడవేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఏది ఏమైనా అద్భుత శిల్ప నైపుణ్యం కలిగిన విగ్రహాలను పునః ప్రతిష్టించాలని భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## జిఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

జనసముద్రం.ప్రతినిది పి శ్రీనివాస్.

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు జిఎస్ఆర్ యువసేన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకుడు చలిచీమల సతీష్ మొక్కను నాటి ప్రతి ఒక్కరు మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. నాటిన మొక్కలని బతికేలా సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కుమార్, కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య, సీనియర్ నాయకులు కోట శీను మరియు జిఎస్ఆర్ నాయకులు శివ, గణేష్, లడ్డు, కార్తీక్ తదితరులు పాల్గోన్నారు

## సిఐటియు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### -సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా జులై.24, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ఈనెల జూలై 27, 28 తేదీలలో రామన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగే సిఐటియు రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ తెలిపారు.బుధవారం రోజున సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ పట్టణ కేంద్రంలో బ్రాహ్మణపల్లి చౌరస్తా సెంటర్లో సిఐటియు రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్,పారిశ్రామిక క్లస్టర్ కార్యదర్శి కందాడి దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో కార్మిక వర్గం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నది.వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేదు ప్రభుత్వాలు రోజురోజుకు నిత్యవసర ధరలు పెంచుతూ కార్మికులను మరింత ఆర్థిక ఇబ్బందులకు నెట్టివేస్తున్నారు.కార్మికులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు కార్మికులకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తున్నాయి.దేశ స్వతంత్రానికి పూర్వం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న తరుణంలో ఎనిమిది గంటల కార్మిక పని సమయాన్ని తగ్గించాల్సింది పోయి 12 గంటలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోడులను తీసుకొచ్చింది కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం ప్రశ్నార్థకంగా చేస్తున్నది జిల్లాలో పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానికులకు ఉపాధి నామాత్రంగానే ఉన్నది స్వయం ఉపాధితో బతుకుతున్న కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు.ఇతర రాష్ట్రాల నుండి బీహార్ ఒరిస్సా చతిస్గడ్ కార్మికులతోని తక్కువ వేదనాలతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారు.ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు ఇంకా అనేక సమస్యలు చాలా పెండింగ్ ఉన్నటువంటి సమస్యల పైన సిఐటియు రాజకీయ శిక్షణ తరగతులలో సంఘటిత అసంఘటిత కార్మికులు జయప్రదం చేయడం కోసం కార్మిక వర్గం పాల్గొని ఈ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండారు శ్రీరాములు,దండబోయిన శ్రీశైలం,సయ్యద్ జలీల్,గోలన్ కొండ అంజయ్య,ఓవల్దాస్ మురళి,మూడవత్ కీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆదాయం ముఖ్యం కాదు మాకు ఆరోగ్యం ముఖ్యం



హుజరాబాద్/జూలై 24(జన సముద్రం న్యూస్ )హుజురాబాద్ లోని పరకాల క్రాస్ రోడ్ లో గల నాగార్జున డైరీ పై కొంతమంది కావాలని కక్ష సాధింపు చర్యల్లో భాగంగా నిందలు వేస్తున్నారని ఎవరైనా సరే డైరీకి వచ్చి పాల ఉత్పత్తులను పరీక్షించి తప్పులుంటే శిక్షించాలంటూ నాగార్జున డైరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్ అన్నారు. బుధవారం హుజరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ%ౌ% నాగార్జున డైరీ ఏర్పాటు చేసి మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు ఎంతోమంది యువకులతో పాటు దళితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకున్నారని,తమ ప్రజలకు అందించే పాలను ప్రతినెల శాంపిల్స్ ల్యాబ్ కు పంపించి వారి ఆదేశాల ప్రకారమే స్వచ్ఛమైన పాలన అందిస్తున్నామన్నారు. ప్రజలకు అందించే పాల ఉత్పత్తుల్లో ఎక్కడ రాజీ పడలేదని అన్నారు. తమ డైరీలో పనిచేసే వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వెళ్తున్నామని,తమకు పాలు పోసి రైతు కుటుంబంలో ఆడకూతురు వివాహం జరిగితే వారికి 5000 రూపాయల ఆర్థిక సాయం, పాడి పశువు మరణిస్తే 40 వేల రూపాయలు, వాళ్ళ అమ్మకపుదారులు మరణిస్తే లక్ష రూపాయల ఆర్థిక సాయం తోపాటు డైరీలో పనిచేసే ఉద్యోగులకు పిఎఫ్, ఎస్సై ఎల్ఐసి లాంటి సదుపాయాలు కూడా కల్పిస్తున్నామన్నారు. గతంలో తిప్పారపు సంపత్ ప్రజా ఆరోగ్య సమితి పేరిట పలు అంశాలతో కూడిన లెటర్ ప్యాడ్ ను అందించి 10 రోజుల్లో సమాధానం ఇవ్వాలని లేని పక్షంలో డైరీ మూసివేయాలని హెచ్చరించారని అన్నారు. అప్పుడు తాను స్వచ్ఛంద సంస్థ నడుపుతున్నానని దాని ఖర్చుల నిమిత్తం రెండు లక్షల ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారని అన్నారు. దానిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే అతన్ని పై కేసు నమోదు చేసి జైల్లో వేశారని అదే కక్ష సాధింపులో భాగంగా తమ డైరీ పై ఇలాంటి తప్పుడు ప్రచారాలతో పాటు నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.నాగార్జున డైరీ తో సుమారు రెండు లక్షల మంది పాలను తాగుతున్నారని అలాంటి పాలపై తాము పూర్తి జాగ్రత్తతో పనిచేస్తామన్నారు. ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని అన్నారు. పాల నాణ్యతను తెలుసుకోవడానికి ఎప్పటికప్పుడు కొత్త మిషన్లను ఏర్పాటు చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన పాలను అందిస్తున్నామని అన్నారు. నాగార్జున డైరీ పాలపై ఎవరికైనా అపోహలు ఉంటే తమను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని పూర్తి వివరాలు వారికి ఇస్తామని,అవసరమైతే ప్లాంట్ లో పాల తయారీని చూపిస్తామని అన్నారు. ఇప్పటికే డైరీ పై ఆరోపణలు చేసిన వారిపై సీపీకి ఫిర్యాదు చేశామని అన్నారు.నాగార్జున డైరీ ప్రజల ఆదరణతోటే ఇంత గొప్పగా ఎదిగిందని రాబోయే రోజుల్లో మరింత ఆదరణ చూపిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాగార్జున డైరీ సిబ్బంది రజనీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, సంతోష్, శివకుమార్, బిక్షపతి, తిరుపతి, రాహుల్, రాజేశ్వ రరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష..



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర నష్టం జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో ఆయన బడ్జెట్ ని ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఢిల్లీలో తిరుగుతూ సోషల్ మీడియాలో హెక్టిక్ డే అని పెట్టారని, హెక్టిక్ డే అని తిరుగుతూ కనీసం సెప్టిక్ ట్యాంక్ కట్టే పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ 15 వేల కోట్లు బడ్జెట్లో తీసుకువెళ్లారని, కనీసం తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకు రాకపోవడం సిగ్గుచేటని, తెలంగాణ ప్రజలు బిజెపికి ఎనిమిది పార్లమెంట్ సీట్లు ఇచ్చినప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా గుండు సున్నా చూపించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు పార్లమెంటు ఎన్నికల్లో చెరో 8 సీట్లు గెలుచుకున్నప్ప టికీ బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణపై వివక్ష చూపిస్తే కనీసం ఖండించకుండా ఏమి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్ కు బడ్జెట్లో అన్యాయం జరిగిందని వారి ఎంపీలు అక్కడే నిరసన తెలిపారని, తెలంగాణ ఎంపీలు మౌనం ఎందుకు పాటించారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష అని అన్నారు. బడ్జెట్ విషయంలో అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కచ్చితంగా కాంగ్రెస్ బిజెపి లను నిలదీస్తామని అన్నారు. ఇప్పటికైనా రెండు పార్టీల ఎంపీలు డ్రామాలు ఆపి తెలంగాణ హక్కుల కోసం కొట్లడాలని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ నీ ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు రుణమాఫీ రెండు లక్షలు ఏకకాలంలో చేశామని పేపర్ యాడ్స్ ఇచ్చుకుంటున్న కాంగ్రెస్ ను నిలదీస్తామని అన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఎవరికి ఇచ్చారో చూపించాలని, లక్ష రూపాయల రుణమాఫీ లోనే చాలా మందికి రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, డాక్టర్ వివేకనంద తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపిన బి ఆర్ ఎస్ నాయకులు



ఎల్కతుర్తి జులై 24 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో ఐటి పురపాలక శాఖ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి మండల నాయకులుఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ ప్రజల క్షేమం కోసం అనుక్షణం పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలఖ పాత్ర పోషించి నిస్వార్థంగా. పనిచేసిన మహా నాయకుడు ఐటీ పురపాలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి తెలంగాణను అభివృద్ధి చేసిన మహానుభావుడు మన కేటీఆర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న ,మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, జాగృతి మండల అధ్యక్షులు గోడిశాల విక్రం గౌడ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్ ,వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు ఇంగే భాస్కర్, ఇంగే రవీందర్ ఇంగే రమేష్ ,మదన్మోహన్రావు వెంకటేష్ యాదవ్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు జంగం రాజు, సాతూరి చంద్రమౌళి ,అంబాల రాజ్ కుమార్, శ్రీనివాస్, కొమురయ్య, కుర్ర సాంబమూర్తి, అల్ల కొండ రాజు, మొగిలి, రమేష్ ,సమ్మయ్య, కోరే రాజ్ కుమార్ ,కమలాకర్ రావు ,రవీందర్ రెడ్డి ,కార్తీక్, గణేష్ ,అంచనగిరి స్వామి, సాంబరాజు, ఆర్కే , చేరాలు, నవీన్, తదితరులు పాల్గొన్నారు

## తాప్రా" సమావేశం విజయవంతంగా ముగింపు

### పెన్షనర్ల సమస్యలపై "తాప్రా" ఆధ్వర్యంలో 30న హైదరాబాదులో ధర్నాకు పిలుపు.




జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 24 జూలైతేదీ: 24-జులై- 2024 బుధవారం రోజున స్థానిక చాణక్య డిగ్రీ కళాశాల జమ్మికుంటలో "తాప్రా" (తెలంగాణ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్) సమావేశం విజయవంతంగా ముగిసింది. తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగ చంద్రయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి.ఏ లను వెంటనే ప్రకటించాలని, నూతన పి.ఆర్.సి ని జూలై 2023 నుండి అమలు చేయాలని ప్రభుత్వాన్ని "డిమాండ్" చేశారు. అదేవిధంగా పెన్షనర్స్ కు ఇ. హెచ్. యస్. (ఎంప్లాయ్ హెల్త్ స్కీం) ను అమలుపరుస్తూ ప్రతి జిల్లాకు రెండు వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరాలకు కుదించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్స్ జేఏసీ హైదరాబాదు లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 30 వ తేదీన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఇట్టి సమావేశంలో ప్రధాన కార్యదర్శి కట్టా నాగభూషణాచారి, ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, మునీరుద్దీన్, ఇ. రామస్వామి, హుజురాబాద్ అధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, కోశాధికారి మండల వీరస్వామి, జమ్మికుంట గౌరవ అధ్యక్షులు శీలం మల్లేశం, గాజె గంగయ్య, ఎండి రహీం, సార భద్ర స్వామి, కాంతయ్య, జె. దేవయ్య, ఎం.డి.హసన్, వి. రామబ్రహ్మం, ఎం.లక్ష్మయ్య, బిట్టు సమ్మయ్య, బి. రవీంద్రా చారి, బి. రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కృషితోనే బడ్జెట్ లో రాష్ట్రానికి ప్రత్యేక నిధులు

**- సీఎం చంద్రబాబు తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం**

**- వైసిపి పాలనలో నిధులు తెప్పించడంలో జగన్ విఫలం.....యాగంటి మల్లిఖార్జునరావు**

జనసముద్రంన్యూస్, జులై 24, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. బడ్జెట్ కేటాయింపులో ఆంధ్రప్రదేశ్ కు ప్రాధాన్యత కల్పించి రాష్ట్రానికి ప్రత్యేక నిధులు మంజూరయ్యేలా సీఎం చంద్రబాబు చేసిన కృషి ఎనలేనిదని టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. బుధవారం యాగంటి మల్లికార్జునరావు విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, ప్రగతికి దిక్సూచిగా ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసమే చంద్రబాబు ఎన్డీఏ కూటమితో జతకట్టారన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి రు.15 వేల కోట్లు బడ్జెట్ లో మంగళవారం కేటాయించడం జరిగిందన్నారు. రివర్స్ టెండరింగ్ పేరిట నిధుల దుర్వినియోగానికి పాల్పడి జగన్ కాలయాపన చేసిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు కూడా కేంద్ర ప్రభుత్వమే తీసుకుంటుందని, విశాఖ టు చెన్నై కారిడార్ ఏర్పాటుకు పూర్తిస్థాయి సహకారం కేంద్రమే భరాయించనున్నట్లు ప్రకటించటం వంటి హామీ తో పాటుబుందేల్ ఖండ్ ప్యాకేజీ తరహాలో వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ లోని ఎనిమిది జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌలిక వసతులు నిధుల కేటాయింపు, నాటి విభజన చట్టానికి లోబడిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన హామీ నెరవేరుస్తామంటూ కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించటం సంతోషకరమన్నారు. నిస్వార్థ రాజకీయాలకు చంద్రబాబు పాలనే నిదర్శనమని, ఈ విధంగా ఏపీకి నిధులు తెప్పించటం కేవలం విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు కే సాధ్యమైందన్నారు.స్వార్థ రాజకీయాలకు పాల్పడిన మాజీ సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చాడన్నారు.



రాష్ట్రానికి ఒక రాజధాని కట్టలేని జగన్మూడు రాజధానులంటూ ప్రాంతాలను రెచ్చగొట్టి జగన్ కుట్రపూరితంగా వ్యవహరించాడన్నారు. కేంద్రం నుండి ఏపీ కి ప్రత్యేక నిధులు తెప్పించడం జగన్ కు చేతకాలేదన్నారు. నాటి జగన్ పాలనలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, హింస ను గమనించిన ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ప్రతిపక్ష హెూదా కల్పించాలని జగన్ హైకోర్టును ఆశ్రయించటం మరింత హాస్యాస్పదంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ మరింత అవృద్ధి చెందనుందని ఆయన పేర్కొన్నారు.

# శ్రీ కొండలమ్మవారి ఆశీస్సులతో..... ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ వారికి శాస్త్రోక్తంగా ఆషాడ సారే సమర్పించిన ఎమ్మెల్యే రాము**

**-అమ్మవారి దీవెనలతో పాడిపంటలతో రైతులందరూ అభివృద్ధి చెందాలి**

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.24. ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండాలమ్మ వారి దేవస్థానంలో ఆషాడమాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.వేడుకల్లో భాగంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అమ్మవారికి శాస్త్రోక్తంగా ఆషాడ సారెను సమర్పించారు.ముందుగా ఎమ్మెల్యే రాముకు మేళతాళాలతో దేవదాయ శాఖ అధికారులు గౌరవ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సమర్పించనున్న సారేను శిరస్సుపై ఉంచుకున్న ఎమ్మెల్యే రాము...... ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించి సారెను సమర్పించారు.పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే రాము, టిడిపి నేతలకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేసి ఆశీర్వదించగా.... దేవదాయ శాఖ అధికారులు ఆలయ సాంప్రదాయ ప్రకారం ఎమ్మెల్యే రాము ఇతర నేతలను సత్కరించి అమ్మవారి ఫోటో, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన వేమవరం శ్రీ కొండలమ్మ వారి దేవస్థానంలో జరుగుతున్న ఆషాడ మాసోత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుడివాడ అభివృద్ధికి తాను చేస్తున్న కృషికి అమ్మవారి చల్లని దీవెనలు ఉండాలని ప్రార్థించానన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కానూరి సురేష్ బాబు, గుడివాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి ఎస్సీ సెల్



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడాలి రామరాజు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, వల్లభనేని వెంకట్రావు, ఈడే మోహన్, ఈడే సుబ్రహ్మణ్యం, గుడ్లవల్లేరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తోటా చిన్నారి, జిల్లా నాయకులు పేర్ని జగన్, వడ్లమన్నాడు మరియు గుడ్లవల్లేరు మండల టిడిపి, జనసేన పార్టీల నాయకులు, పలువురు రైతు సంఘాల పెద్దలు, మండల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాక్యాంటీన్ నడుపుతున్న ఆర్యవైశ్య ముద్దుబిడ్డ లకు అభినందనలు తెలిపిన యాగంటి

జనసముద్రంన్యూస్, జులై 24, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల పట్టణంలో అన్నా క్యాంటీన్ ని విజయవంతంగా నడుపుతున్న ఆర్యవైశ్య ముద్దుబిడ్డలకు మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అభినందనలు తెలిపారు.ఆకలి తో భోజనం చేయడానికి వచ్చిన ప్రజలకు భోజనం వడ్డించారు. ఈసందర్భంగా యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ... సంక్షేమ కార్యక్రమాలకి రూపకల్పన చేసిన వ్యక్తి అన్న నందమూరి తారక రామారావు అని అలాగే అన్న గారి ఆశయాలను కొనసాగిస్తున్న వ్యక్తి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు. ఆగస్టు 15వ తారీకున మన రాష్ట్రములో దాదాపు 150 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి ప్రజలకి ఐదు రూపాయలకే మూడు పూటలా భోజనం అందించి వారి ఆకలి తీరుస్తామని తెలిపారు.అలాగే రాష్ట్రంలో తొందర్లో మహిళలందరికీ ఉచిత బస్సు ఏర్పాటు అవుతుందని మరియు ప్రతి నెల ఒకటో తారీకునే ఇంటికి వద్దకు వెళ్లి పింఛను అందిస్తాము అని చదువుకున్న నిరుద్యోగులకి నెలకి 3000 నిరుద్యోగ భృతి అందిస్తామని తెలియజేశారు. మహిళలందరికీ మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని, రైతులందరికీ ప్రతి సంవత్సరము 20,000 ఆర్థిక సహాయం నారా చంద్రబాబునాయుడు వారి అకౌంట్లో వేస్తారని తెలియజేశారు.. అలాగే రైతులకు సబ్సిడీలో విత్తనాలు వ్యవసాయ పనిముట్లు



మరియు మందులు,ఎరువులు అందిస్తామని తెలియజేశారు. ఇంతమంది ఆకలి తీరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీడేలా రామకృష్ణ పోల సత్యం , దారువేముల రామకృష్ణ, చీదెళ్ల ఆంజనేయులు,, నియోజకవర్గ కాపు నాయకులు జక్కా నరసింహారావు ,మాచర్ల పట్టణ తెలుగు మహిళా నాయకురాలు పద్మా రెడ్డి భవాని భాయ్ ,తిక్క కొండలు, దుర్భాకుల ప్రసాద్ రావు ,పిన్నంశెట్టి కృష్ణ, మేకల సురేంద్ర పాల్గొన్నారు.

# గుడివాడ నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాల్వలు... డ్రైన్లలో సమస్యల పరిష్కారానికి చర్యలు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.24.గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు డ్రైన్ లో తూడు తొలగింపు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రాము....-రూ.2.90 కోట్లతో నియోజకవర్గంలోని ఇరిగేషన్, డ్రైనేజీ కాలువల్లో తూడు,కాడ తొలగింపు పనులు ప్రారంభం.. ..కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను.... రైతన్నలు దగ్గరుండి పర్యవేక్షించాలి. .. ..గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు గ్రామంలోని వడ్లమన్నాడు డ్రెయిన్ లో జరుగుతున్న తూడు, కాడ తొలగింపు పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇరిగేషన్ కాల్వలు, డ్రైనేజీ కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎక్కడికక్కడ రైతులు... దగ్గరుండి పర్యవేక్షించుకోవాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.....రైతులకు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఎకరాకు సాగునీరు అందిస్తున్నామని..... అదేవిధంగా ఒక్క ఎకరా కూడా వర్షపు నీటితో మునగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఒక కోటి,58 లక్షల,55 వేల నిధులతో నియోజకవర్గంలోని 8 మేజర్ నీటి చానల్స్ మరియు 90లక్షల,30వేల నిధులతో 5 మేజర్ డ్రైనేజీ కాలువల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే రాము తెలియజేశారు రైతన్నలందరూ శ్రద్ధ వహించి కాలువల్లో, డ్రైన్లలో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం



అయ్యేలా....ఎక్కడికక్కడ రైతన్నలు తమ సలహాలు, సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు గ్రామ టిడిపి నాయకులు, రైతు సంఘాల పెద్దలు, గుడ్లవల్లేరు మండల టిడిపి- జనసేన- బిజెపి పార్టీల నేతలు, కార్యకర్తలు,పలువురు రైతులు, పాల్గొన్నారు.

# వర్జినయ పొగాకు రైతులకు శుభవార్త

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ ,జూలై 24,ఏలూరు జిల్లాలోని వర్జీనియా పొగాకు రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలియజేసింది. వర్జినియ పొగాకుకు రైతులు పండించిన పంట పరిమితి దాటి అమ్ముకోవడానికి ఇకనుండి ఎటువంటి అపరాధ రుసుము చెల్లించిన అవసరం లేదని పొగాకు రైతు సంఘ అధ్యక్షుడు కాకర్ల వివేకానంద తెలియజేశారు దీనికి సంబంధించి కేంద్ర వాణిజ్య శాఖ మంత్రివర్యులు పీయూష్ గోయల్ జీవోను జారీ చేశారని వారు తెలియజేశారు. తాము సమస్యను తెలియజేసిన వెంటనే ఈ జీవో రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు మరియు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి. పురందేశ్వరి, ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా.మహేష్ కుమార్ అదేవిధంగా బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మలా.కిషోర్ పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్, ఈడి అద్దంకి శ్రీధర్ బాబు లకు ఈ సందర్భంగా పొగాకు రైతులు ధన్యవాదాలు తెలియజేశారు .





# గిరిజన శాఖ మంత్రివర్యులు సంధ్యరాణీ ని కలిసి ద్వారకాతిరుమలం మండలం టిడిపి నాయకులు

జర సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 24

ఆంద్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ( సచివాలయం - అమరావతి ) లో రాష్ట్ర శాఖమంత్రివర్యులు మహిళా , శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి ని మర్యాద పూర్వకంగ కలసి ద్వారకాతిరుమల ( చిన్న తిరుపతి ) శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దుస్సాలు అలంకరించి శ్రీ స్వామి వారి చిత్రపటం, మరియు తీర్ధ ప్రసాదాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన గోపాలపురం నియోజకవర్గం ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి సుబ్బారావు మరియుఈ కార్యక్రమంలో తధితర నాయకులు పాల్గొన్నారు



# ఏక్ పేడ్ మా కి నామ్ పే" కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,జూలై24,

పచ్చదనాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వ యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కార్యక్రమాలలో భాగంగా, , విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ -1 ఈరోజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ కె. మాణిక్య కుమారి, విద్యార్థులు తమ తల్లి సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ ఆమె పేరిట మొక్కలు నాటారు. కళాశాల గ్రీన్ హౌస్లో కూడా విద్యార్థులు కొన్ని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు బోటనీ విభాగం యొక్క గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ విద్యార్థులను అభినందించి పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ప్రోత్సహించారు. సీనియర్ డైసీ ఈ కార్యక్రమానికి అవసరమైన సహాయం అందించారు. బోటనీ ఫ్యాకల్టీ డాక్టర్ ఎన్.నాగరాజు, డాక్టర్ ఎం.పద్మ సుందరి, నాన్ టీచింగ్ స్టాఫ్ రాజేష్, రాజు పాల్గొన్నారు.




# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి! సిఐటియు, ఎస్ఎఫ్ఐ. ప్రజాసంఘాల డిమాండ్**


అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జులై 24 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ విద్యాసంస్థ లు, నిబంధనలు పాటించకుండా, అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని , వాటి పైన జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, పి.జాన్ ప్రసాద్, ఎస్ఎఫ్ఐ , ఆరోపించారు. కోడూరు సిఐటియు ఆఫీసులో వారు మాట్లాడుతూ, మండలంలో ఉన్నటువంటి ప్రైవేట్ విద్యా సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ బుక్స్ రూపంలో వేల రూపాయలు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. జీవో ఒకటి ప్రకారం ఫీజులు నోటీసు బోర్డులో బోర్డులో పెట్టకపోవడం దుర్మార్గమైన పరిస్థితి అన్నారు. అలాగే విద్యార్థుల జీవితాలతో వారి తల్లిదండ్రుల రక్తాన్ని పీడిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి యాజమాన్య%శీ% పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సెలవు దినాల్లో ఓవర్ టైం లో కూడా, విద్యార్థులు క్లాసులో పెట్టుకుంటున్నారని, విద్యార్థుల మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, ఆందోళన వ్యక్తం చేశారు. బస్సు, ఎఫ్ సి, ఫిట్నెస్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికేట్, లేని పాఠశాలపైన, నిబంధనలు పాటించని విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేసి, చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా, ప్రవేట్ పాఠశాలలోనూ, కాలేజీలోనూ, ఉపాధ్యాయులు అధ్యాపకులకు, కనీస వేతనాలు అమలు చేయడం లేదని, పీఎఫ్, ఈఎస్ఐ అందరికీ అమలు చేయడం లేదని తెలిపారు. సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు, లోకేష్ పాల్గొన్నారు.

# నేడు,రేపు ప్రత్యేక ఆధార్ క్యాంపులు.

జన సముద్రం న్యూస్,జులై 24 పుల్లల చెరువు.నేడు,రేపు అనగా 25,26 తేదీలలో పుల్లల చెరువు లోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో పి.జె.విలియమ్స్ తెలిపారు.ఈ క్యాంపులో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు కొత్త ఆధార్ నమోదు,ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు దాటితే అప్ డేట్ చేయడం,బ్యాంక్ పాస్ పుస్తకాలు,పాన్ కార్డు,ఓటర్ ఐడి కార్డు లకు ఆధార్ లింక్ చేయబడుతుం దని ఆయన తెలిపారు.27 వతేదీన గంగవరంలో ఆధార్ క్యాంపు జరుగుతుందని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
గురువారం25,జూలై,2024

## ఎన్డీఏ కూటమి తరపున... "ఏడుగురు విప్పులను" ప్రకటించే అవకాశం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎమ్మెల్యేలు..



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూలై 24 జనసముద్రం న్యూస్
ఏడుగురు విప్ లను రేపు అధికారికంగా ప్రకటించే అవకాశం ఇప్పటికే జనసేన పార్టీ తరపున ఒక బీసీ, ఎస్సీ సామాజిక వర్గం తరఫున నిర్ణయం అలాగే బీజేపీ నుంచి విష్ణు కుమార్ రాజును ప్రకటించే అవకాశం తెలుగుదేశం పార్టీ నుంచి కమ్మ సామాజిక వర్గం నుంచి ఇద్దరికీ, ఒక బీసీ, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఒకరికి అవకాశం అలాగే చీఫ్ విప్ ప్రకటన కూడా రేపు అధికారికంగా ప్రకటన చీఫ్ విప్ రేసులో ఉమ్మడి కర్నూల్ జిల్లా నుంచి బీటీ నాయుడు, ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ధూళిపాళ్ల నరేంద్ర, జీవీ ఆంజనేయులు ఈ ముగ్గురిలో ఒకరిని చీఫ్ విప్ గా ప్రకటన చేసే అవకాశం.

## కూటమి ప్రభుత్వంతో ఏపీకి ఫలితం బడ్జెట్లో ఏపీకి దక్కిన న్యాయం నరవ రమాకాంత్ రెడ్డి



జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు,జూలై 24 జనసముద్రం న్యూస్: పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి సింహభాగం నిధులు కేటాయించడం, ఇది కేవలం చంద్రబాబు నాయుడు మంత్రాంగం వలననే సాధ్యపడింది టిడిపి తెలుగు రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీన్ని బట్టి ఢిల్లీలో చంద్రబాబు కేంద్రంలో ఉన్న పరపతి ఏమిటో అర్థమైంది. ఈ కేటాయింపుల వల్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, రాజధాని అభివృద్ధికి 15 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం.ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తికి అధిక నిధులు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ. పారిశ్రామిక అభివృద్ధికి హైదరాబాద్– బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి. విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ లోని రోడ్లకు ప్రత్యేక సహాయంము.పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి. నీరు, విద్యుత్తు, రైల్వే ,రోడ్లు లకు ప్రత్యేక నిధులు. విభజన చట్టంలో ఉన్న హామీలు అమలు. ఉర్ణోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక నిధులు. ఈ నిధుల కేటాయింపు తో ఆంధ్ర రాష్ట్ర రూపురేఖలే మారనున్నాయని ప్రజలంతా ఎంతో ఆనందంగా ఉన్నారు అని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యన్నపాత్రుడు ఏపీ శాసనసభ లో తెలుగు వెలుగును ప్రభవింపజేస్తున్నారు





జనసముద్రం జూలై 24 బ్యూరో చీఫ్ టి. జీ& ఏ.పీ ఆంధ్రప్రదేశ్ శాసనసభను నిర్వహిస్తున్న శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యన్నపాత్రుడు శాసనసభ ను తెలుగు సభగా నిర్వహిస్తూ అన్ని విషయాలను తెలుగులో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు మళ్లీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు గారిని గుర్తు చేస్తున్నారు . శాసనసభలో బిల్లులు ప్రవేశపెట్టి వాటిని ఆమోదించే సమయం లో సైతం తెలుగు పదాలను వాడుతూ ప్రజలందరికీ అర్థం అయ్యే రీతిలో శ్రీ అయ్యన్న పాత్రుని విధానం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ రాష్ట్ర కార్యదర్శి బి. రామాచార్యులు పేర్కొన్నారు.
ఎమ్మెల్యే లందరూ శాసనసభలో తెలుగులోనే మాట్లాడే విధంగా ముందుకు రావాలని తద్వారా మాతృభాష రుణం తీర్చుకున్న వారు అవుతారని పేర్కొన్నారు.

## ఎల్కతుర్తి లో జె ఎస్ ఆర్ జన్మదిన వేడుకలు జరిపిన బిజెపి నాయకులు



ఎల్కతుర్తి జులై 24 జనసముద్రం న్యూస్
ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వృక్ష ప్రసాద దాత, వేసవి కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎంతో మంది బాటసారులకు చల్లని మంచినీటినిఅందించిదాహార్తిని తీర్చిన మహానుభావుడు, ఆపద్బాంధవుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జె ఎస్ ఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జే ఎస్ ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కుడితాడి చిరంజీవి, నాయకులు అడేపు శ్రీవర్ధన్, జనగాని కిష్టయ్య, ముస్కే వెంకటేష్, పల్లెపాటి మధుకర్, చిదురాల వెంకటేష్, అరెపల్లి వినోద్, మాజీ ప్రజాప్రతినిధులు కొమ్మిడి నిరంజర్ రెడ్డి, బూర్గుల రామారావు, కుడితాడి రాజు భాస్కర్ రావు, సామల సురేష్ రెడ్డి, నాయకులు సూకినే సుధాకర్ రావు, కొమ్మిడి లచ్చిరెడ్డి, హంబిరు శ్రీనివాస్, హింగే దేవరావు, బిట్ల లింగయ్య, విద్యాసాగర్, చిర్రా శ్రీనివాస్, పాటి బాగువాన్,రాజు, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## భువనగిరిలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై. 24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు మరియు బ్రెడ్లను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పంపిణీ చేశారు.
అనంతరం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీజిల్లా నాయకులు,కౌన్సిలర్లు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చ



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం (జూలై:24) హైదరాబాద్ : తెలంగాణ శాసన సభలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పై వాడి వేడి చర్చ జరిగింది ప్రశ్నోత్తరాల సమ యంలో ప్రతిపక్షం తరపున బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడారు.
అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పారిపో యిందన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్లు తీసుకొచ్చిందన్నారు. వారిని ఎప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా ఎప్పుడు గుర్తిస్తారని ప్రశ్నిస్తే ప్రభుత్వ దగ్గర సమాధానం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పోకడలను గమనిస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు. అన్నారు..

## ఈనెల 26న చలో అసెంబ్లీ,ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు

జనసముద్రం జూలై 24: డిండి:–
తెలంగాణ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 26న చలో అసెంబ్లీ,ఇంద్ర పార్క్ ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో స్థానిక భవన నిర్మాణ సంగం కార్మికులతో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న జరగబోయే చలో అసెంబ్లీ,ధర్నా కార్యక్రమాన్ని భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.
నగరాలను సుందరంగా తీర్చిదిద్దుతున్న తెలంగాణ భవననిర్మాణకార్మికులసమస్యలనుపరిష్కరించకుండా,





పక్కనపెట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతు న్యాయని మండిపడ్డారు.ఎన్నో సంవత్సరాలు పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి 44 కోడ్లు ఉన్న కార్మిక చట్టాలను 4 కోడ్లుగా కుదించి కార్మికుల పొట్టను కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాధారణంగా మరణించిన కార్మికులకు5లక్షలుగా పెంచాలని,ప్రమాదవశాత్తుగా మరణించిన కార్మికునికి 10లక్షలు,ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,పెళ్లి కానుక లక్ష రూపాయలు,ప్రసుతి సహాయంగా 50 వేలకు పెంచాలని,కార్మికులందరికీ హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులు లేబర్ కార్డుల కోసం రోజుల తరబడి మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నా వేలిముద్రలు పడటంలేదని తెలిపారు.ఐడి కార్డులలో పేర్లు తప్పులున్నకార్మికుల పేర్లను సరిచేసి పొందుపరిచేలా ఏఎల్వోల కు ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి. లింగమయ్య,ఏఐటీయూసీనాయకులు విద్యాసాగర్, డిండిపట్టణభవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బుషిపాక సాయిలు,ఆరెకంటి నరసింహ,సిహెచ్ వెంకటయ్య,బి.రాములు,పరశరాం,గంగయ్య,నరేంద ర్,మల్లయ్య,తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా డీజేఫ్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ డీజేఫ్ రాష్ట్ర కార్యదర్శి సోరుపాక రాజు



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ 24: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన డీజేఫ్ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్ గారి తమ్ముడు ఎర్రోళ్ల చంటి ఎస్ ఆర్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గత కొద్ది కాలంగా అనారోగ్యం తో బాధపడుతు నిన్న రాత్రి తుది శ్వాశ విడిచారు ఈ విషయం తెలిసిన వెంటనే వారి యొక్క అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అదేవిదంగా డీజేఫ్ ప్రతి కుటుంబ సభ్యునికి ఏ ఆపద వచ్చినా కుటుంబ పెద్ద గా డీజేఫ్ జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం మరియు మండల నాయకత్వం ముందు వరుసలో ఉంటుంది ఈ కార్యక్రమంలో డీజేఫ్ రాష్ట్ర కార్యదర్శి సోరుపాక రాజు, సంయుక్త కార్యదర్శి పోలోజు రాంమూర్తి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కాసుల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్ డీజేఫ్ సీనియర్ సభ్యులు, స్థానికులు ఎర్రోళ్ల రాజబాబుపాల్గొన్నారు

## జన్నారం గోండు గూడెం మధ్యలో ఉన్న వాగు పై వంతెన నిర్మించాలి



ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్)జూలై 24 మంచిర్యాల జిల్లా జన్నారం గ్రామ శివారులో ఉన్న జన్నారం వాగు పై వంతెనను పూర్తి చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు జన్నారం వాగు ఆవలి వైపుగా గోండు గూడా దొంగ పల్లి నాయకపు గూడా తదితర ఆదివాసి గ్రామాలు ఉన్నాయి ఆయా గ్రామాల ప్రజలు నిత్యవసరాల సరుకుల కోసం ఆయా గ్రామాల యువకులు పిల్లలు బడి కళాశాలల కోసం వెళ్లడానికి అక్కడి ప్రజలు పనులకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గత ప్రభుత్వాలు ఏమాత్రం ఈ వంతెన పనులు నిర్మించక పోవడంతో తెలంగాణలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఈ వంతెన ని నిర్మించాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు చిన్నపాటి వర్షాల కే వాగు వరదలు గా రావడం ఆయా గడాల ప్రజలు ముఖ్యంగా పిల్లలకు విద్యార్థులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.
వాస్తవానికి వాగు పై వంతెన మంజూరు అయింది. అది గమనించి వంతెన పనులు తొందరగా ప్రారంభించాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మానవ హక్కుల విభాగం అధ్యక్షునీ నియామకం పి ఎ పల్లి మండల అధ్యక్షుడు గా శిరసువాడ హరిప్రసాద్ నియామకం



జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై :24 పీఏ పల్లి మండలానికి చెందిన శిరసువాడ హరిప్రసాద్ ను మానవ హక్కుల విభాగం పీఏపల్లిమండలఅధ్యక్షునిగా నియమించడం జరిగింది మానవ హక్కుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ బి రాథోడ్ మరియు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సయ్యద్ గౌస్ భాషా మరియు జిల్లా అధ్యక్షులు బిక్షమయ్య చేతులు మీదుగా పీఏపల్లి మండలానికి అధ్యక్ష నియమాక పత్రాన్ని అందజేయడం జరిగింది.హరి ప్రసాద్ మాట్లాడుతూ నాకు ఇంత పెద్ద బాధ్యతను అప్పచెప్పిన రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఎలాంటి సమస్య నా దగ్గరికి వచ్చిన వెంటనే నా వంతు సహాయం చేస్తానని మనవి చేస్తూ నాకు సహకరించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు

## చలో గుంటూరు కార్యక్రమానికి బయలుదేరిన జేఏసీ నాయకులు



దామరచర్ల మండలం.
జులై 24.(జనసముద్రం న్యూస్): ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ ముఖ్య నాయకుల సమావేశానికి జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదు నుండి గుంటూరు కి జేఏసీ నాయకులు బయలుదేరారు,ఇట్టి కార్యక్రమానికి దామరచర్ల మండలం నుంచి మాల మహానాడు ముఖ్య నాయకులు బయలుదేరి వెళ్లారు,ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు మరియు వర్కింగ్ చైర్మన్ తాళ్లపల్లి రవి,మాలమహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ,వైస్ చైర్మన్ గాజుల పున్నమ్మ,ఎస్ నాను,దాసరి భాస్కర్,తాలూకా అనిల్,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జోసెఫ్,నల్గొండ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ,మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి విజయ్,మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనార్హులకు పెన్షన్ మంజూరు చేసిన ప్రభుత్వ అధికారిపై చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ల సహకారంతో ప్రతి జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

ఖానాపూర్ నియోజకవర్గం, జూలై 24, (జనసముద్రం న్యూస్):
ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇచ్చే వృద్ధులకు,దివ్యాంగులకు,బీడీకార్మికులకు, చేనేత కార్మికులకు, తదితరులకు పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వృద్ధులకు, చేనేత,బీడీ, ఒంటరి తదితరు లకు రెండు వేలుదివ్యాంగులకునాలుగువేలుఅందిస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ అధికారులు అనర్హులకు పెన్షన్ మంజూరు చేసి ప్రభుత్వానికి మిగులు బడి లేకుండా చేస్తున్నారు. ఎ అధికారి ద్వారా పెన్షన్ మంజూరు చేయబడిందో, అ సంవత్సరం నుండి 2024 జులై ఒకటి వరకు పెన్షన్ దార్లకు, ప్రభుత్వం నుండి ఉచితంగా డబ్బులను మంజూరు చేసిన ప్రభుత్వ అధికారం నుండి వసూలు చేయాలి. ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇచ్చే డబ్బులకు పెన్షన్ ధారు ఆశపడి ప్రభుత్వ అధికారికి లంచం ఇవ్వడం ద్వారా, ప్రభుత్వం ద్వారా పెన్షన్ మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారి లంచం తీసుకోవడం అనేది నేరం, అందుకుగాను,చట్టంప్రకారం ఆ ప్రభుత్వ అధికారి పై అధికారులు పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోని శిక్ష పడే విధంగా చేసి,ప్రభుత్వానికిమిగులుచేయాలి.రాష్ట్రం లో వేల పెన్షన్ డూప్లికేట్ దారులు ప్రభుత్వానికి తెలియడం వలన కోట్ల డబ్బులుప్రభుత్వానికిమిగులు అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు సహకారంతో, జిల్లాలోని ప్రతి ఎంపీడీవో కార్యాలయంలో ఉచితంగా వైద్య శిబిరాలు,వెరిఫికేషన్అధికారులు,వైద్యులు చేసేవిధంగాచూడాలి.ప్రభుత్వఅధికారులు మళ్లీ వెరిఫికేషన్ చేసి అసలైన పెన్షన్ దారులనుగుర్తించిదివ్యాంగులకు,వృద్ధుల కుబీడీచేనేతఒంటరితదితరలకు ప్రభుత్వం నుండిఆరువేలు, నాలుగు వేలు అందించే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలి

## తెలంగాణకు నిధులు తేని బిజేపీ ఎంపీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపీకి ప్రజలే బుద్ధి చెప్తారు

### – పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్



చొప్పదండి(జనసముద్రం న్యూస్): ఢిల్లీలో కుర్చీ కాపాడుకోవడానికి బీహార్ ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించి మన తెలంగాణకు నిదులు రాబట్టడంలో విఫలమైన తెలంగాణ బిజెపి ఎంపీలు.. ఈ విషయం తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారని, కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించిన తీరు తెలంగాణపై సవతి ప్రేమ చిన్నచూపు చూసినా మోడీ ప్రభుత్వంలో రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సర్పంచుల ఎంపిటిసి జెడ్పిటిసి మునిసిపల్ తదితర ఎన్నికల్లో ప్రజలు ఒక్క ఓటు కూడా బిజెపి అభ్యర్తులకు వేయకుండా ఓడించి మోడీకి బుద్ధి చెప్పాలని తెలంగాణ ప్రజలను కోరుతున్నాం అని ప్రజలు అన్ని గమనించాలని చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ అన్నారు.

## అద్భుత ఫలితాలు సాధించిన భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు




జూలై 24 (జనసముద్రం న్యూస్ చింతపల్లి):
మహాత్మాగాంధీ యూనివర్శిటీ సోమవారం రోజున వేలువరించిన డిగ్రీ II, IV, VIవ రెగ్యులర్ మరియు I, III, V వ బ్యాక్ లాగ్ సెమిస్టర్ ఫలితాలలో భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాదించారు అని ప్రిన్సిపాల్ సూదినమోని. హన్మంతు యాదవ్ తెలిపారు. బీఎస్సీ(బిజెడ్సి–) నుండి ఎరుకలి.రేణుకా– 9.70/10 జీపీఏ, కీలుకత్తుల .ప్రేమలత– 9.36/10., కర్నాటి .ప్రత్యూష 9.08/10., సిహెచ్ .శృతి –9.04/10., గాదె. జ్యోతి, గడ్డం.చామంతి,గడేలా.స్వాతి9.0/10జీపీ ఏగ్రేడ్సాదించారుమరియుబీఎస్సీ(ఎంపీసీఎస్) (MPC s) నుండి రౌత్ . శిరీష– 9.36/10జీపీఏ.,శీలం.శ్రీజా–9.04/10.,బీ.కాం(సి.ఎ)నుండిఫరాత్9.70/10జీపీఏ., పచ్చిపాల. పవన్, ఏలూరి .ప్రసాద్, స్వామి, అంజలి, లక్ష్మి , దీపికా 8.50/10 జీపీఏ పైగా మంచి ఫలితాలు సాధించి "భారతి డిగ్రీ కళాశాలకు గొప్ప ఫలితాలను అందించారు అని భారతి కళాశాల మేనేజ్మెంట్ వారు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో భారతి కళాశాల ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్ యస్.హన్మంతు యాదవ్ వైస్ ప్రిన్సిపాల్ కడారి. ఆంజనేయులు యాదవ్., డైరెక్టర్ యస్.ధనలక్ష్మి, కళాశాల స్టాఫ్ యం. గిరిప్రసాద్., ఎన్ ఎస్ ఎస్ కో– ఆర్డినేటర్ పచ్చిపాల.నరసింహా.,వి.రమేష్.,జంగయ్య,సి. హెచ్.వెంకటేష్, ఏడుకొండల్, లక్ష్మయ్య , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. భారతి కళాశాల మేనేజ్మెంట్ మరియ స్టాఫ్ విద్యార్థిని , విద్యార్థులు డిగ్రీ లో మంచి ఫలితాలు సాధించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

మిర్యాలగూడ పట్టణం.జులై 24.
(జనసముద్రం న్యూస్):
మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ నందు గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 48 వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు,ఇట్టి పుట్టినరోజు వేడుకకు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పాల్గొని కేకు కట్ చేసి పార్టీ శ్రేణులందరికీ తినిపించి కేటీఆర్ కి మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకు ముందు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నూతన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగములో కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత కేటీఆర్ దే అని చేసిన సేవలను కొనియాడారు.కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండి,రాబోయే కాలములో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమములో కీలక భూమిక పోషించాలని యువ నాయకత్వం భవిష్యత్తులో రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలుపుతూ కేటీఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు




తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో డిసిఎంఎస్ నల్లగొండవైస్‌చైర్మన్‌దుర్గంపూడినారాయణరెడ్డి,బిఆర్ ఎస్ ఉద్యమ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి,యడవెల్లి శ్రీనివాస రెడ్డి,సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగా రెడ్డి,మాజీ ఏఎంసి ఛైర్మన్ బైరం సంపత్ (బుచ్చయ్య),వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి,తాజా మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య,మాజీ రైతు బంధు సమితి మెంబర్ చొగాని బిక్షం,పిఎసిఎస్ ఛైర్మన్ వెలిచెటి రామకృష్ణ,మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్,సీనియర్ నాయకులు ఎండి. కరీం,నంద్యాల శ్రీరామ్ రెడ్డి,దారగాని వెంకటేశ్వర్లు, మహిళా మైనారిటీ నాయకులు ఎండి. షెహనాజ్ బేగం,కౌన్సిలర్లు సాదినేని స్రవంతి శ్రీనివాస రావు,రమావత్ కమిలి భీమ్లు నాయక్,బల్లెం దేవకమ్మ అయోధ్య,తిరుమలగిరి స్వర్ణలత వజ్రం,నాయకులు అయిలవెంకన్న,పిన్నబోయినశ్రీనివాస్‌యాదవ్,పునాటి లక్ష్మీనారాయణ,గుడిసె దుర్గాప్రసాద్,పశ్యా శ్రీనివాస రెడ్డి,మన్నెం శ్రీనివాస రెడ్డి,కొండారపు నాగేశ్వర రావు,నల్ల గంతుల నాగభూషణం, బాణావత్ సైదా నాయక్,కొండారపు శ్రీనివాస్,ఎస్డీ. బాలేషహీద్,గంటా శ్రావణ్ రెడ్డి,రెడబోతు సంతోష్ రెడ్డి,ఈశ్వరా చారి,మాజీ ఎంపీటీసీవెంకటేశ్వర్లు, సూర్యనాయక్,రామవతారం,ఫయాజ్,వాజీద్,సాంబ శివ రావు,జక్క నాగేశ్వర రావు,కందుల నాగిరెడ్డి, బంగారు సైది రెడ్డి,దైద వెంకటేష్,డివిపి సుబ్బా రావు,ప్రకాష్ నగర్ శ్రీను,తీరాందాసువిష్ణు,జానకి రెడ్డి,గోపాల్ రావు,రమావత్‌వినోద్,కేడీపీ, సత్యనారాయణచారి,ర్యా0బో లక్ష్మయ్య,కుంచం రాజ్ కుమార్,బంగారుగడ్డ సైదులు,యేసు,కిరణ్,బిక్షం, గౌతం,రమేష్‌నాయక్,నాగరాజుతదితరులు ఉన్నారు.

# చౌటుప్పల్లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని చౌటుప్పల్ బార అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా

చౌటుప్పల్ జన సముద్రం న్యూస్ జూలై 24
చౌటుప్పల్లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని జీవో నెంబర్ 50ని రద్దు చేయాలని చౌటుప్పల్ బార అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బారసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండవ రెవిన్యూ డివిజన్ చౌటుప్పల్ అనీ ఏసీపి కార్యాలయం మున్సిపాలిటీ కేంద్రం జాతీయ రహదారి ఉన్న ప్రాంతం కాబట్టి చౌటుప్పల్ సబ్ కోర్ట్ ఏర్పాటు చేసి కక్షిదారులకు మరింత చేరువలో న్యాయవ్యవస్థ ఉండాలని అన్నారు. కావున సబ్ కోర్ట్ ని చౌటుప్పల్ ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు మరియు న్యాయవాదులకు అధికారులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపినారు. జీవో నెంబర్




50 రామన్నపేటలో సబ్ కోర్ట్ ని ఏర్పాటు చేస్తూ వెలుబడిన జీవోని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. 60% కేసులు ఉన్న చౌటుప్పల్ జురడిక్షనీ కాదు అని 40% కేసులు ఉన్నటువంటి రామన్నపేట కోర్టుకి సబ్ కోర్ట్ ని ఏర్పాటు చేయడం వల్ల చౌటుప్పల్ కి అన్యాయం జరిగిందని వాపోయారు. మూడు రోజులపాటు కోర్టును బాయికట్టు చేస్తున్నామని తెలిపినారు చౌటుప్పల్ లో సబ్ కోర్ట్ ను ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపినారు.

ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, ట్రెజరర్ పీ మైపాల్ రెడ్డి, ఎగ్జిట్ కమిటీ సభ్యులు జై శేఖర్, జె శ్రీశైలం, రిప్రజెంటేటివ్ అల్లి స్వాతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తి రెడ్డి, ఎలమోని శ్రీనివాస్,తడక మోహన్, బాల్యం వెంకట చలపతి,ఎస్సార్ బిక్షపతి, పి బిక్షమయ్య, వాకటి నరసింహారెడ్డి, బడుగు శ్రీకాంత్, డి శ్రీశైలం, పాల పరమేష్,ఎండి ఖయ్యూంపాషా, రాఘవేంద్ర, మేడి సత్యనారాయణ, జ్యోతి, శ్రీకాంత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి గౌరవ వేతనం రికవరీ కి మళ్లీ 3 వ నోటీస్

- **నోటీసులతోకాలయాపనచేస్తున్నఎంపీడీవోజి.శ్రీనివాస్**
- **ప్రత్యేక అధికారి చర్యలు శూన్యం**
- **రికవరీలో అలసత్వం వహించిన అధికారులపై కలెక్టర్ చర్యలు చేపట్టాలి**

జనసముద్రం : జూలై 24
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ కు చెందిన మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ ఎంపిటిసిగా కొనసాగిన కాలంలో ఎంపిటిసి పదవి రేషన్ డీలర్ నిర్వహిస్తూ రెండు విధములుగా ప్రభుత్వం నుండి లబ్ధి పొందుచున్నందున ఎంపిటిసి గా పొందిన గౌరవ వేతనం తేదీ: 1జూలై 2019 నుండి 30 మే 2021వరకు రూపాయలు 5000 చొప్పున 115000 రూపాయలు అంతే కాకుండా తేదీ: 1 జూన్ 2021 నుండి 31 జనవరి 2024 వరకు రూపాయలు 6500 చొప్పున 208000 రూపాయలు మొత్తం 323000 రూపాయలు ప్రభుత్వమునకు చెల్లించాలని మొదటి లేఖ సంఖ్య :ఎ/16/2024 ,తేదీ:02-02-2024 ,
రెండవ లేఖ సంఖ్య : ఎ/16/2024,తేదీ:20-03-2024 ను జారీ చేసి 121 రోజులు పూర్తి అయినప్పటికీ మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ నుండి ఎలాంటి స్పందన రాలేదని మూడవ నోటీస్ లేక సంఖ్య : ఎ/16/2024,తేదీ:18-07-2024



లోని లేఖలో తెలుపుతూ ఇట్టి సొమ్ము త్వరగా చెల్లించాలని ఆదేశిస్తూ చెల్లించని యెడల తోట శ్రీనివాస్ పై తగు చర్యలు తీసుకొనుటకు శాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తామని 3 వ నోటీసును జారీ చేశారు. ఈ సందర్భంగా 3 నోటీసుల జారీని ఉద్దేశిస్తూ ఫిర్యాదుదారుడైన స.హ.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెద్దపల్లి ద్వారా మాజీ ఎంపిటిసి తోట శ్రీనివాస్ కు 3 నోటీసులు రికవరీ కొరకు జారీ చేసి 5 నెలలు గడిచినప్పటికీ ప్రస్తుతం వరకు కూడా రికవరీ చేయలేకపోయారు. సంబంధిత శాఖ మండల , జిల్లా అధికారులు రికవరీలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని తోట శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ , ప్రజా ప్రతినిధి కాబట్టి అతనిపై చర్యలు ఉండవా ? రికవరీ చేయడంలో అలసత్వమా?

**అధికారులు సామాన్యులను ఒకలా ? ప్రజా ప్రతినిధులను ఒకలా చూస్తారా ?**

ప్రజాస్వామ్యంఅంటేఇదేనా ? ప్రభుత్వ అధికారులను , రాఘవపూర్ గ్రామ ప్రజలను మోసం చేసి రేషన్ డీలర్ గా , ఎంపిటిసిగా కొనసాగడమే కాకుండా బొబ్బిలి సత్యనారాయణ చేసిన ఫిర్యాదు పై నిజం , నియమ నిబంధనలు బయటపడటంతో ఎంపిటిసి పదవికి రాజీనామా చేయడం. రికవరీ కొరకు అధికారులు **నోటీసులు పంపిస్తే స్పందించకపోవడం ప్రజా ప్రతినిధుల లక్షణమేనా ? మాజీ ఎంపిటిసి వేతనం రికవరీ పై చట్టపరమైన చర్యలు ఎక్కడ ?**

తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో ఏ మండలంలో లేని విధంగా పెద్దపల్లి జిల్లా , మండలంలోని రాఘవపూర్ మాజీ ఎంపిటిసి గౌరవ వేతనం రికవరీ పై మండల , జిల్లా అధికారుల పనితీరు, విధుల నిర్లక్ష్యం,అలసత్వం,చట్టపరమైనచర్యలుతీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. రికవరీ కొరకు జారీ చేసిన నోటీసులకు స్పందించని మాజీ ఎంపీటీసీ పై పెద్దపల్లి ఎంపీడీవో , మండల ప్రజా పరిషత్ పెద్దపల్లి ప్రత్యేక అధికారి , జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి , పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తక్షణమే మాజీ ఎంపిటిసి పై చట్టపరమైనచర్యలుచేపట్టాలనిబొబ్బిలిసత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన మన శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 24
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఐటి రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకొని తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాల్లో ఎన్నో విప్లవతమైన మార్పులు చేసిన ఘనుడు ఆయనకి ఎవరు సాటి రారు నిరంతరం ప్రజల కోసం శ్రమించే గొప్ప మనసున్న నాయకుడు మన ప్రియతమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన మన శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఈ రాష్ట్ర ప్రజలకి మీరు ఇంకా సేవ చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటూ పుట్టినరోజు శుభాకాంక్షలు కేటీఆర్ గారికి తెలియజేస్తూ నియోజకవర్గ కేంద్రం మధిర పార్టీ ఆఫీసులో పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గారు



మరియు మండల పార్టీ టౌన్ పార్టీ నాయకులు
ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరావు గారు మధిర సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ గారు మధిర మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు గారు మధిర టౌన్ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వర్ రావు గారు మధిర మండల పార్టీ సెక్రటరీ బొగ్గుల భాస్కర్ రెడ్డి గారు టౌన్ పార్టీ కార్యదర్శి అరిగ శ్రీనివాసరావు గారు కౌన్సిలర్స్ యాన్నంశెట్టి అప్పారావు గారు సయ్యద్ ఇక్బాల్ గారు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చావా వేణు గారు మాజీ శివాలయ కమిటీ చైర్మన్ గారు వంకాయలపాటి నాగేశ్వరావు గారు ముఖ్య నాయకులు బోయపాటి వెంకటేశ్వరరావు గారు,జేవీ రెడ్డి గారు,నారాయణ గారు,జగన్మోహన్ రావు గారు,భోగ్యం ఇందిరా గారు యువజన పార్టీ అధ్యక్షులు ముత్తవర ప్యారి గారు,అబ్బూరి రామన్ గారు,ఉమామహేశ్వర్ రెడ్డి గారు,ఆళ్ల నాగబాబు గారు, నాగలవంచ రామారావు గారు, ఖురేషి గారు,వేల్పుల శివ గారు, పుచ్చకాయల వెంకటనారాయణ గారు,సైదా గారు,చీదిరాల రాంబాబు గారు,పరిసా శీను గారు మదర్సా గారు,తదితరు నాయకులు కార్యకర్తలు మొదలగువారుపాల్గొనిశభాకాంక్షలుతెలియజేసినారు

# అంగన్వాడి కేంద్రంలో పంపిణీ చేసిన గుడ్లలో పురుగులు





యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీలోని బంజారాహిల్స్ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం కోసం పిల్లలకు ఇచ్చే గుడ్డులో పురుగులు రావడం కలకలం రేపింది. గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు,బాలింతలకు పౌష్టికాహారం కోసం బాలామృతం పథకం ద్వారా ప్రభుత్వం కోడిగుడ్లను పంపిణీ చేస్తుంది.కొన్ని ఏజెన్సీల ద్వారా అంగన్వాడి కేంద్రాలకు కోడిగుడ్డను ప్రభుత్వం సరఫరా చేయిస్తుంది.అయితే ఏజెన్సీలు నాణ్యమైన గుడ్లను సరఫరా చేయకపోవడంతో ఆ గుడ్లు 15 రోజులకేకుళ్ళిపోతున్నాయి.బంజారాహిల్స్ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో కొందరు పిల్లలకు,బాలింతలకు గుడ్లను పంపిణీ చేశారు.వాటిని ఇంటికి తీసుకువెళ్లిన లబ్ధిదారులు వంట చేయడానికి చూడగా గుడ్లు పూర్తిగా కుళ్లిపోయాయంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు.
దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నాణ్యమైన గుడ్లను పంపిణీ చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు,బాలింతలు,గర్భిణీలు డిమాండ్ చేస్తున్నారు.

# కేంద్ర బడ్జెట్లో గిరిజనులకు అన్యాయం...

## గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్.

.దామరచర్ల మండలం.జులై 24.(జనసముద్రం న్యూస్):
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెలు గారడి చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం(టీ జి ఎస్)రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ శ్రీను నాయక్ ఆరోపించారు.మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారని అన్నారు.గిరిజన సంక్షేమానికి గతేడాది 7273 కోట్లు కాగా ఈ ఏడాది బడ్జెట్లో ఏకంగా 13000 కోట్లు కేటాయించినట్టు చెప్పడం పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు.గతేడాది బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించిన వాస్తవాన్ని చెప్పకుండా సవరించిన అంచనా 7273 కోట్లు మాత్రమే చెప్పి అంకెల గారడీకి పాల్పడిందన్నారు.గిరిజనుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించామని నమ్మించే ప్రయత్నం చేసిందన్నారు.కేవలం 539 కోట్లను మాత్రమే పెంచి ఈ ఏడాది బడ్జెట్లో 13 వేల కోట్లు కేటాయించిందనితెలిపారు.

గిరిజన తెగల్లో నిరుద్యోగం,ఉపాధి లేమి తీవ్రస్థాయిలో పెరిగిన నేపథ్యంలో వారికి ఎన్ఎస్ఎఫ్డీసి ద్వారా ఆర్థిక అభివృద్ధికి రుణాలు ఇచ్చి తోడ్పడాల్సిన కేంద్ర ప్రభుత్వం అరవకరానిధులతో మరింత పేదరికంలోకి నెట్టే విధంగా ఉందన్నారు.ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించినకేంద్రప్రభుత్వంభవనాలు,ఉద్యోగులు,విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకుండానే బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్న బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించలేమని చేతులెత్తేయడం గిరిజనులకు ద్రోహం చేయడమేనని



అన్నారు.గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అత్యంత వెనుకబడిన గిరిజన తెగల అభివృద్ధికి గత బడ్జెట్లో 256 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా కోత పెట్టడం అత్యంత విషాదకరమైన అంశమని ఆవేదన వ్యక్తం చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చిన గత పదేళ్లకాలంలో గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఒక్క కొత్త పథకాన్ని ప్రకటించకపోగా కేంద్ర బడ్జెట్లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్ళించిందని ఆరోపించారు.సబ్ ప్లాన్ కు గత బడ్జెట్లో 102 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 1 లక్షా 19 వేల కోట్లు కేటాయించగా ఇందులో కేవలం 25 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసి మొత్తం ఖర్చు చేశామని దొంగ లెక్కలు చూపుతున్నారన్నారు.ఈ ఏడాది సబ్ ప్లాన్ కింద 1 లక్షా 24 వేల కోట్లు కేటాయించిందని సబ్ ప్లాన్ నిధులు నేరుగా గిరిజనుల అభివృద్ధికే ఖర్చు చేయాలని ఇతర జనరల్ పథకాలకు దారి మళ్లించకూడదని రాజ్యాంగ నియమాలు ఉన్న వాటిని పరిగణలోకి తీసుకోకుండా కార్పొరేట్లకు రాయతీలు ఇవ్వడానికి వేలకోట్లు దారి మళ్ళిస్తున్నదని అన్నారు.

# వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

**-అన్ని వర్గాల ప్రజలకు అండగా మోడీ 3.0 బడ్జెట్**
**- చేపూరి సత్యనారాయణ బిజెపి జిల్లా కార్యదర్శి**

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి ఏర్పడ్డాక నిన్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ పై స్పందించిన ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తుందని, దానికి అనుగుణంగా నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలనే ముఖ్య ఉద్దేశంతో, వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకరావడానికి బడ్జెట్ లో పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. మహిళా సాధికారత దిశగా మహిళలను ప్రోత్సహించడం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపారని, బడ్జెట్ లో మహిళలకు అత్యధిక నిధులు కేటాయించడం దానికి నిదర్శనమని, నిరుద్యోగులకు



ఉద్యోగ కల్పన, మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ఉత్పత్తి సేవలు, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక వసతులు, పరిశోధన అభివృద్ధి, అత్యధిక సంస్కరణలు, తదితర అనేక విషయాలను పరిధిలోకి తీసుకొని కేంద్ర బడ్జెట్ ను రూపొందించాలని, దీని ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసిన ప్రభుత్వంగా చరిత్రలో నిలుస్తుందని అన్నారు. ఈ బడ్జెట్ ను దేశ ప్రజలు సంతోషంగా స్వాగతిస్తున్నారని ఆయన తెలిపారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## సీ ఈ ఐ ఆర్ పద్ధతి ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ



జన్నారం మండల విలేఖరి జనసముద్రం న్యూస్ జూలై 24 మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లో గత సంవత్సరం పోయిన రెండు ఫోన్లను ట్రేస్ చేసి పట్టుకొని బాధితులకు అప్పగించామని జన్నారం మండల ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే N.అజయ్ కుమార్ అనే వ్యక్తి 30/7/2023 రోజున తన సాంసంగ్ A03 మోడల్ దాదాపు 15 వేల విలువగల మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు, అలాగే జాడి సత్యనారాయణ అనే వ్యక్తి 19/07/2023 రోజున తన వన్ ప్లస్ నార్డ్ సి దాదాపు 17వేల విలువగల మొబైల్ ఫోను జన్నారం బస్టాండ్ లో పోగొట్టుకున్నాడు. వీరిద్దరూ తమ ఫోన్లు పోయాయని జన్నారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టెక్ టీం కానిస్టేబుల్ రవి, పిసి చంద్రమౌళిలు ఇట్టి మొబైల్ ఫోన్లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి పట్టుకున్నారు. పోయిన తమ ఫోన్ లను అప్పగించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.


## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేంద్ర బడ్జెట్ లో నిధులు "సున్న " :గొడిశాల రామనాథం



జనసముద్రం న్యూస్, పినపాక, జూలై 24.
తెలంగాణ రాష్ట్రం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి వివిధ పన్నుల రూపంలో కొన్ని వేల కోట్ల రూపాయలు అందుతున్న కూడా రాష్ట్ర అవసరాలను, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తుల మేరకు నిధులు కేటాయించకపోవడం, తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదాను కల్పించకపోవడం, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తకుండా కేంద్ర ప్రభుత్వం తన సవతి తల్లి ప్రేమను చూపించిందని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఆరోపించారు. నిన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బయ్యారం క్రాస్ రోడ్ నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజేపి పార్టీకి 8 మంది ఎంపీలు ఉన్నా కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం వారు సాధించిన నిధులు" సున్నా " అని ఎద్దేవా చేశారు. ఓట్ల రాజకీయాలు చేసే బిజెపి పార్టీకి 8 మంది ఎంపీలను సాధించి పెట్టిన తెలంగాణ రాష్ట్రం గుర్తుకు రాకపోవడం చాలా బాధాకరమని బిజెపి పార్టీ నాయకులను ఎంపీలను తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని అన్నారు. కనీసం తెలంగాణ పదం లేకుండా కేంద్ర బడ్జెట్నిప్రవేశపెట్టడంచాలా విడ్డూరంగా ఉందని ,కేంద్రం ద్వారాసాధించాల్సిననిధులనుతెలంగాణరాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచైనాసాధించి తీరుతారని రాష్ట్ర ప్రజలకు ఎటువంట అన్యాయంజరగకుండాచూసుకుంటారనితెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వతంత్ర రెడ్డి, తోట రాంబాబు, చీమల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గీతా ఇంగ్లీష్ హై స్కూల్లో పోచమ్మ బోనాలు






చొప్పదండి(జనసముద్రం న్యూస్):
గీతా ఇంగ్లీష్ హై స్కూల్లో పోచమ్మ బోనాల పండుగను ఘనంగానిర్వహించారు.విద్యార్థులు వివిధ వేషధారణలతో అమ్మవారు,పోతురాజులు సంస్కృతి, సంప్రదాయప్రదమైన దుస్తులు ధరించి నృత్యాలు చేస్తూ ర్యాలీ తో ఊరేగింపుచేస్తూ పోచమ్మ గుడికి విద్యార్థులందరూ వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్రం ఆనంద రెడ్డి, ప్రిన్సిపాల్ లింగరావు,ఉపాధ్యాయులు, విద్యార్థినీవిద్యార్థులుపాల్గొన్నారు.


## ఇటీవల అనారోగ్యానికి గురైన సిపిఎం నాయకులు కట్ట గాంధీ గారిని పరామర్శించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 24,
ఇటీవలఅనారోగ్యానికిగురైఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సిపిఎం నాయకులు కట్ట గాంధీ గారిని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించారు.
ఈ సందర్భంగా గాంధీ గారిని వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వారి కుమారుడు ప్రముఖ న్యాయవాది కట్ట పూర్ణచంద్రరావును వారి తండ్రి గారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. లింగాల కమల్ రాజు వెంట పరామర్శించిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిత్తరు



నాగేశ్వరరావుమరియువార్డ్కౌన్సిలర్ అరిగే శ్రీనివాసరావు లు ఉన్నారు.

## వర్షానికి కూలిన ఇళ్లను పరిశీలించిన తాసిల్దార్ తోట సూర్యనారాయణ.



పినపాక, జనసముద్రం న్యూస్ ,జులై 24.
పినపాక మండలం, బయ్యారం గ్రామపంచాయతీ, గాండ్ల బయ్యారం గ్రామంలో పాపాల కనకం, పాపాల శంకర్ కు చెందిన రెండు పూరిళ్లు వర్షానికి కూలిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న పినపాక తాసిల్దార్ తోట సూర్యనారాయణ బుధవారం
ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇల్లు కూలిన నష్టాన్ని పంచనామా నిర్వహించారు. తమను ఆదుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నుండి ఆర్థిక సహాయం అందేలా చూడాలని తాసిల్దార్ ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీ జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## మూసి కాలువ బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద మూసి కాలువ బ్రిడ్జిని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే పరిశీలించారు.ఎప్పటికప్పుడు ప్రవాహ ఉధృతిని గమనించాలని,నీటి ప్రవాహం పెరిగితే వెంటనే వాహనాలు,వ్యక్తుల రాకపోకలు జరగకుండా చూడాలని,బారికేడింగ్,ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలని,24 గంటలు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మంతపురి శ్రీధర్,మండల అభివృద్ధిఅధికారిశ్రీనివాస్ రెడ్డిలను కలెక్టర్ ఆదేశించారు.



## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు.

### పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాలవెంకట్ రెడ్డి

జూలై 24 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)
చింతపల్లి మండల కేంద్రములో మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై కేక్ కటింగ్ చేసి అనంతరం ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలందరి ఆశీర్వాదంతో కేటీఆర్ గారు నిండ నూరేళ్లు ఆయురారోగ్యాలతో,అష్టశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.లక్ష్యంతో రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని వదిలి,రాష్ట్ర రాజకీయాల్లో అడుగు వేసి ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని త్యాగం చేస్తున్నా గొప్ప నాయకుడు కేటీఆర్ అని ఆయన అన్నారు..ఏ ఆశయంతో నైతే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందో ఆ ఆశయ సాధన కోసం తండ్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న రాజకీయాల్లో అపర చాణక్యుడు కేటిఆర్ గారని



కొనియాడారు.తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించి రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నింపిన యువ నాయకుడు కేటీఆర్ అన్నారు.నడక నడవడికలో మాటలో మంచితనం మచ్చలేని నాయకుడు కేటీఆర్ అని కితాబు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నట్వ



గిరిధర్,ఎల్లంకి అశోక్,అక్రం యాదవ్,మద్రు రామారావు,కాయితి బచ్చిరెడ్డి,రమావత్ కొండల్ నాయక్,దండేటికార్ప్రసాద్,శంకర్నాయక్, యాదగిరి సేట్, వందనపు ఆంజనేయులు,రమావత్ మాంత్యనాయక్,జర్పులరాజు,యం.డిఖాలేద్,బాదేపల్లి నీరంజన్,దాసరి తిరుపతి,సిమర్ల శ్రీను యాదవ్, ఆంగోత్రవి,నల్లశంకర్,గడ్డంశేఖర్,బిఆర్ఎస్పార్టీనాయకులుకార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు.

## కొండ భీమనపల్లి పలు సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులపై స్పందించిన ఎంపీడీవో నీలిమ మేడం



జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై. :24
కొండ భీమనపల్లి తేదీ 22 07 2024 సోమవారం దేవరకొండ స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు గ్రామంలో ఉన్న పలు సమస్యల పైన ఎర్ర



ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సమస్యల పైన దరఖాస్తు విన్నవించుకున్న సందర్భం రెండు రోజుల్లోనే ఎంపీడీవో ఇంచార్జ్ నీలిమ మేడం స్పందించి భీమనపల్లి ఇంచార్జ్ సెక్రటరీ శ్రీను ని సమస్యల పరిష్కారానికై ఆదేశించారు గ్రామంలో సెక్రటరీ సమస్యల పైన పర్యవేక్షించి ఎస్సీ కాలనీ మునుకుంట్ల వీరారెడ్డి కమిటీ హాల్ ముందు డంపింగ్ గా చెత్తను రెండు రోజుల్లో పూర్తిగా ఇక్కడి నుంచి తొలగిస్తాం వాటర్ రింగ్ మూతను పెట్టిస్తాం కాలనీవాసులు ఎవరైనా కమ్యూనిటీ హాల్ ముందు చెత్త వేసినట్లయితే వారికి 500 రూపాయలు నుండి 1000 రూపాయల వరకు జరిమానా విధిస్తామని ఆర్డర్ ఇవ్వడం జరిగింది అదేవిధంగా 167 హైవే రోడ్ కొత్త బస్టాండ్ ప్రక్కన క్యాట్రిల్ ట్యాబ్ (పశువుల తొట్టి నీటి సంపు) రిపేర్ చేస్తాం ఇక్కడ స్టోరేజీ అయ్యి ఉన్న నీటిని త్వరలోనే పరిష్కార మార్గం కనుక్కుంటాం ఈ మురికి నీరును ఊర చెరువు కాలువ వరకు జెసిబి తో మట్టి కాలువ తోడిస్తామని హామీ ఇవ్వడం జరిగింది



# వరద తాకిడికి బలహీన పడుతున్న కోడిపుంజుల వాగు....?

- నూతన బ్రిడ్జి రివిటింగ్ దిమ్మెలు,ఇంజనీర్ల డిజైన్ లోపమా...?
- 80 లక్షల సింగరేణి సొమ్ము వాగు పాలుఅయిందా..?
- వర్షాకాలంలో అక్కరకు రాని బ్రిడ్జి ఎందుకని సింగరేణి కార్మికుల ఆవేదన.





జనసముద్రం న్యూస్ ,మణుగూరు ,జూలై 24. మణుగూరు లో సింగరేణి కార్మికుల రాకపోకలకు 80 లక్షల రూపాయల వ్యయంతో కోడిపుంజుల వాగుపై మామిడి చెట్ల గుంపు వద్ద గత ఏడాది సింగరేణి యాజమాన్యం నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జి ఇంజనీర్ల డిజైన్ లోపంతో రివిటింగ్ దిమ్మెలు వరద తాకిడికి బలహీన పడుతున్నాయని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి , ఇంత వ్యయంతో నిర్మించిన బ్రిడ్జి వర్షాకాలంలో కార్మికుల రాకపోకలకు ఉపయోగపడకపోతే ఏమి లాభం అని బ్రిడ్జి పైకి వరదరాగానే ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీసులు, కూనవరం పంచాయతీ అధికారుల వాహనాల దారి మళ్లింపు తో డ్యూటీల రాకపోకలకు ఇబ్బంది అవుతోందని కార్మికులు వాపోతున్నారు, కార్మిక సంఘాల కార్మికుల అభ్యర్థుల మేరకు గత ఏడాది జులై 8వ న కోడిపుంజుల వాగుపై నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జి అట్టహాసంగా ప్రారంభించారు, ఓపెనింగ్ చేసి నెల కాక ముందుకే 27 జులై నాడు భారీ వరదకు బ్రిడ్జి రివిటింగ్ దిమ్మెలు కొట్టుకుపోయాయి, పై అధికారులు సీరియస్‌గా స్పందించడంతో మరలా కొంత సొమ్ము వెచ్చించి తాత్కాలిక మరమ్మతులు నిర్వహించినట్లు తెలుస్తోంది, ఈ సంవత్సరం భారీ వర్షాలతో పోటెత్తిన వరదలకు మరల రివిటింగ్ దిమ్మెలకు మరమ్మతులు చేయవలసి వచ్చింది, ఆకస్మికంగా పెద్ద ఎత్తున వరదలు వచ్చే కోడిపుంజుల వాగుపై పిల్లర్స్ తో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉండగ పాతిక 30 ఏళ్ల క్రితం తాత్కాలిక రాకపోకలకై నిర్మించిన తూరల చప్టా పునాదిగా పైన ఖర్చు తక్కువ నిర్మాణ సమయం తక్కువగా ఉంటుందని సి సి రోడ్డు లా ఐరన్ చిప్స్ తో సిమెంట్ కాంక్రీట్ స్లాబు వేశారు, పైనుంచి చూడ్డానికి పొడుగాటి బ్రిడ్జి లా ఉన్న భారీ వరదలను తట్టుకునే సామర్థ్యం లేని లోలెవెల్ బ్రిడ్జి నిర్మించారు, దీంతో భారీ వర్షాల సమయంలో రేగుల గండి చెరువు పెద్ద ఎత్తున నిండి వాగులో భారీగా వరద వచ్చినప్పుడు తూరల పైనుంచి ప్రవహించిన వరద నీరు ఇప్పుడు ఆనకట్టలా బ్రిడ్జి అడ్డు ఏర్పడడంతో లో లెవెల్ బ్రిడ్జిలో ఎక్కడైతే బలహీనంగా ఉంటుందో దాని నష్టం చేస్తూ వరద ముందుకు సాగుతోంది, ఇదే వాగుపై కూనవరం రోడ్లు పాతిక ఏండ్ల క్రితం నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి కానీ, దిగువన 20 ఏళ్ల క్రితం సీతానగరం రోడ్డులో నిర్మించిన మినీ బ్రిడ్జి గాని ఎక్కడ డామేజ్ కాకపోవడానికి పిల్లర్లతో నిర్మించిన బ్రిడ్జిలే కారణమని ఇంజనీరింగ్ పై అవగాహన లేని వారు సైతం చెప్పవచ్చు నిర్మాణాలపై ఎంతో అవగాహన ఉన్న సివిల్ ఇంజనీర్లు ఉన్న సింగరేణిలో కోడిపుంజుల వాగు లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణం ప్రణాళికలో ఎందుకు లోపం జరిగిందో ఇప్పటికైనా సింగరేణి డైరెక్టర్లు దృష్టి పెట్టాలి, సమస్య పరిష్కారానికి ఏరియా కార్మిక సంఘాల నాయకులు కూడా చొరవ చూపాలి, కొంత ఆలస్యమైన కోడిపుంజుల వాగుపై పిల్లర్లతో నిర్మించే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణమే పరిష్కార మార్గంగా ఆలోచన చేయాలి,సింగరేణి కార్మికులతో పాటు వివిధ గల డిపార్ట్మెంట్ లకు విధులకు హాజరయ్యే అధికారులు కావచ్చు ఏరియా జిఎం గారు కావచ్చు ఈ బ్రిడ్జి పైనుండే ప్రయాణించాల్సి ఉంటుంది, ఎన్నో విధాలుగా ఉపయోగపడే ఈ వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం దిశగా ఆలోచించాలని, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని కూనవరం హై లెవెల్ బ్రిడ్జికి పై నుండి ఇదే కోడిపుంజుల వాగులో పూడిక కూడాతీయాల్సిఉందని పిచ్చి మొక్కలు తొలగించాల్సి ఉందనిగనికార్మికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం: బడ్జెట్ పై భా జాపా శ్రేణులుహర్షం



జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై :24 కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు పెద్దపీట వేసేలా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ అన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 48,20,512 కోట్ల భారీ బడ్జెట్ తో మన తెలుగింటి ఆడపడుచు నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో రక్షణ రంగం, వ్యవసాయం, మహిళా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి. కొరకు అధిక నిధులు కేటాయించి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. రక్షణ రంగానికి 6.22 లక్షల కోట్ల రూపాయలను కేటాయించడం ద్వారా ఈ దేశ రక్షణ విషయంలో తమ వైఖరిని స్పష్టం చేయడం జరిగిందని అన్నారు. యువతకు ఉపాధి నైపుణ్య అభివృద్ధి కొరకు రెండు లక్షల కోట్ల రూపాయలను, వ్యవసాయ రంగానికి 1.52 లక్షల కోట్లు మహిళా సంక్షేమానికి మూడు లక్షల కోట్లు గ్రామీణ అభివృద్ధికి 1.77 లక్షల కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టి అన్ని రంగాలకు ప్రాధాన్యతలిచ్చారని అన్నారు. రాబోయే రోజుల్లో ఆత్మ నిర్భర భారత వైపు పయనించడమే తమ లక్ష్యమని నిన్నటి బడ్జెట్ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరోసారి చాటి చెప్పిందని ఆయన అన్నారు. మధ్యతరగతి ఎగువ మధ్యతరగతి వర్గాలకు పన్ను మినహాయింపులు ప్రకటించి ఊరట కలిగించారని దేశ ప్రజలంతా బడ్జెట్ ను స్వాగతిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం పస లేని కామెంట్లు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్ , రెడ్డి శంకర్ ,జిల్లా భాస్కర్, గంప ఫణి, గంజి హరికుమార్ ,శేఖర్ రెడ్డి , బిక్షపతి జాదవ్ ,గుండాల అంజి, బెలిదే మాధవి, అప్పం అజయ్, గడ్డం శివ, చిత్రం ఉదయ్ ,కర్నాల బాలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఐటి శాఖ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు.

- కేటీఆర్ కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియ పరచినబీ ఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు తాత గణేష్.



జనసముద్రం న్యూస్ జూలై 25 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధం పల్లి గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజుమాజీ ఐటి శాఖ మంత్రివర్యులు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ప్రత్యేకంగాశుభాకాంక్షలు తెలియపరిచారు

రాష్ట్రంలో బీ ఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైన కార్యకర్తలలో పార్టీపై పార్టీ నాయకులపై అభిమానం నిరూపించారు కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మర్చిపోలేదు ఈరోజు కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తాత గణేష్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ఉందో రాష్ట్ర ప్రజలకు ఇప్పుడు అర్థమవుతుంది మాయమాటలు చెప్పి సాధ్యం కాని పథకాలు అమల్లో పెట్టి జనాన్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తీరు ఈరోజు ప్రజలకు అర్థమవుతుంది కనీసం కేంద్ర బడ్జెట్లో ఒక్క రూపాయి తీసుకురాని ప్రభుత్వం ముందు ముందు అభివృద్ధి కార్యక్రమాలు ఎలా చేస్తారో అర్థం అవుతుంది ఇకనైనా ప్రజలు తెలుసుకుని ఎవరు అధికారంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కలుగుతుందో తెలుసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు తాత గణేష్ గ్రామ కమిటీ సభ్యులు రావూరి శరత్ బూత్ కమిటీ అధ్యక్షులు దాసరి రాము రైతు సమన్వయ కమిటీ సభ్యులు రాయల రాజేష్ మాజీ సర్పంచ్ ఇరుప మమతా రాజేష్ చిలక బత్తిని పుల్లయ్య బొడ్డు నరసయ్య వీరబాబు కస్తాల నవీన్ పుల్లూరు సుధాకర్ వినోద్ రామారావు చిన్న బాబు శ్రీను రాంబాబు వీరయ్య భూక్య కిషన్ మరియు బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు శ్రద్ధతో బాగా చదువుకోవాలి




జన్నారం విలేఖరి జనసముద్రం న్యూస్ జులై 24 విద్యార్థులు శ్రద్ధతో బాగా చదువుకోవాలని డిఆర్డిఏ పీడి, జన్నారం మండల స్పెషల్ ఆఫీసర్ కిషన్ సూచించారు. బుధవారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని జన్నారం, పోన్కల్ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం అక్కపెల్లి గూడా గ్రామ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అలాగే పాఠశాల హెచ్ఎం జాజాల శ్రీనివాస్ ను ఆయన శాలువా కప్పి సన్మానించారు.

# తెలంగాణ రాష్ట్రంపై విషం జిమ్ముతున్న ప్రదాని మోడీ : సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.



జనసముద్రం న్యూస్, కరకగూడెం, జూలై 24. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి మొండి చేయి చూపారని కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపారని, మోడీ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రధాన మంత్రి ఆ లేక కొన్ని రాష్ట్రాలకేనా అని ప్రశ్నించారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు తిరస్కరించిన బలహీన ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ తన కుర్చీని కాపాడుకునేందుకు కొన్ని రాష్ట్రాల సీఎంలకు భయపడి ఆ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకి 8 ఎంపీ సీట్లు ఇవ్వగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ పేరు పలకకపోవడం, చిల్లి గవ్వ కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు.

గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా అగ్ర నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పదేపదే చెప్పిన మాట, మోడీ మన రాష్ట్రానికి గాడిద గుడ్డు ఇచ్చిందు అని అదే మాట నేడు నిజమైందని అన్నారు.

# మహిళలు రుతుక్రమం సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ



జనసముద్రం : జూలై 24 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) మహిళలు రుతుక్రమం సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ కోరారు ఎన్టిపిసి పర్మినెంట్ టౌన్ షిప్ లోని కాకతీయ కన్వెన్షన్ హాల్‌పెద్దపల్లిజిల్లామహిళాసాధికారితకేంద్రంఆధ్వర్యంలో బుధవారంఏర్పాటుచేసినమహిళలు మరియుయువతుల ఋతుక్రమం, పరిశుభ్రత,సౌకర్యాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ చాల మంది ఆడవాళ్లు రుతుక్రమ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడంమూలంగాఅనారోగ్యాలకుగురవుతున్నారని అన్నారు. రుతుక్రమ సమయంలో మెన్ స్ట్రన్ కప్పులు, క్లాత్ ప్యాడ్లను వాడాలని సూచించారు. అలాగే మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న భద్రత, చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని కోరారు. మహిళలకు వాటిపైఅవహగాహనకల్పించడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రవూఫ్ ఖాన్, రిసోర్స్ పర్సన్ డాక్టర్ శాంతి, డిస్ట్రిక్ పంచాయత్ రాజ్ ఆశాలత, డిప్యూటీ డిఎంహెచ్ఓ అన్నప్రాసన,మెడికల్ కళాశాల ప్రొపెసర్ డాక్టర్ శ్రీదేవి, పెద్దపల్లి సీడీపీఓ కవిత, రామగుండం సీడీపీఓ స్వరూప, డిస్ట్రిక్ గర్ల్ , చైల్డ్ ఆఫీసర్ కవిత, డిహెచ్ఈడబ్ల్యు. డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ దయా అరుణ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి భరోసానిచ్చిన పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం



జనసముద్రం న్యూస్ ,పినపాక ,జూలై 24. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం పినపాక నియోజకవర్గం వారు నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా పినపాక మండలం బయ్యారం ప్రాంతానికి చెందిన పాపాల కనకయ్య పూరి గుడిసె ఇటీవలే వర్షాల కారణంగా కూలిపోయింది. వీరిది అతి నిరుపేద కుటుంబం ఈ విషయం తెలిసి స్పందించిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ఫౌండర్ పసునూరి భాస్కర్ , గౌరవ అధ్యక్షులు బేతంచెర్ల వెంకటేశ్వర్లు సారధ్యంలో పవర్ స్టార్ అభిమాన సంఘం సభ్యులు ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందచెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం సభ్యులు సాయి భార్గవ్, సురేందర్ పటేల్, ప్రదీప్ కుమార్, బత్తుల అనిల్ కుమార్, బండ్ల బాల, యుగంధర్ సాయిని బాలయ్య, దేరంగుల నరసింహ, పాపాల వీరబాబు, సురేష్‌బాబు,జనసేనఅభిమానులుగ్రామపెద్దలుతదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం మొక్కలు నాటుదాం వాటిని కాపాడుదాం




జనసముద్రం న్యూస్ దేవరకొండ జులై: :24

. మొక్కలు నాటుదాం వాటిని కాపాడుకుంటే అవి మనలని కాపాడుతాయి నినాదంతో స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నందు ఈ రోజు అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి,కోశాధికారి పంగునూరు లింగయ్య,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి,సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, కార్యవర్గం సభ్యులు అస్సం పాండరయ్య,జంపాల యాదగిరి,సత్యనారాయణ, సభ్యులు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. భూమి విస్తీర్ణములో మూడోభాగం చెట్లు ఉంటే మనకు కావలసిన ఆక్సిజన్, వర్షపాతం, నీడ, పశుపక్షాదులకు ఆహారం సంవృద్ధిగా లభించి దేశం ఆహ్లాదంగా, ఆనందంగా ఉంటుందని, కాబట్టివర్షాకాలంలోఅందరుమొక్కలునాటికాపాడుబాధ్యత తీసుకోవాలని కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





యాదాద్రి భువనగిరి జిల్లా

జూలై. 24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మగ్దుంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (రామన్న) జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు మరియు పెన్నులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో మగ్దుంపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ శెట్టి నరేష్ యాదవ్,నాయకులు ఎర్ర శేఖర్ రెడ్డి,మట్ట గోపికృష్ణ,బాబ్జాన్, రాచమల్ల మహేష్,వెంకటేష్,శ్రీరాములు మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకిరామ్ పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్): జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో చొప్పదండి మార్కెట్ కార్యాలయంలో జరిగింది. చైర్మన్ గా కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ గా మునిగాల రాజేందర్ , సభ్యులుగా చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, ఎల్లాల ఆదిరెడ్డి, కొత్తపల్లి నవీన్, పత్తిపాక నరేష్, జాతరగొండ ఓదయ్య , చిలుక సంజీవ్ లతో పాటు అడ్తిదారుల కోటాలో నుండి యాంసాని సాంబమూర్తి, పట్టూరి కిషన్ బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు వెల్మ మల్లారెడ్డి కమిటీ సభ్యులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి,, కనుమల్ల రాజశేఖర్, మణిశంకర్ రెడ్డి, విజయ్, తాండ్ర వేణుగోపాల్, రాజేందర్, విద్యాసాగర్, బత్తిని తిరుపతి, వడ్లూరి శ్యామ్, బండారి ఆంజనేయులు, జక్కుల జనార్దన్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram